- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శనివారం
24-10-2026

సంపుటి : 01 సంచిక : 212 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 212 NAMASTEY MAHAAPRABHA



బీజేపీ, బీఆర్ఎస్ మధ్య
రహస్య ఒప్పందం!

- రెండు పార్టీలు ఒక్కటేనన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని ఆరోపణ
- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనపై ప్రశ్నలు
- బీజేపీ అభ్యర్థుల ప్రకటన తర్వాతే బీఆర్ఎస్ అభ్యర్థుల బరిలోకి దిగుతారని వ్యాఖ్య
- పార్లమెంట్‌లో కేంద్ర బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని విమర్శ
- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ హామీ ఏమైందని నిలదీత
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ప్రశ్నలు
- నిజామాబాద్ అర్బన్‌లో మీడియా సమావేశంలో వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:అక్టోబర్ 23 మహాప్రభ

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని వ్యాఖ్యానించారు. గురువారం నిజామాబాద్ అర్బన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందనడానికి త్వరలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు బీఆర్ఎస్ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించకపోవడమే నిదర్శనమని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. ముందుగా బీజేపీ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత బీఆర్ఎస్ నామమాత్రంగా అభ్యర్థులను బరిలోకి దింపుతుందని ఆరోపించారు.

-మిగతా 3 లో

సమన్వయంతోనే
నేరాల కట్టడి


సురక్షిత దక్షిణ భారతమే లక్ష్యంగా పనిచేయాలి


- నేరస్తుల సమాచార మార్పిడికి ఉమ్మడి వ్యవస్థ ఏర్పాటు చేయాలి
- దక్షిణాది రాష్ట్రాల పోలీసులకు సీఎం రేవంత్ పిలుపు
- మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ ముందడుగు
- ఈగల్ పనితీరుకు కేంద్రం నుంచి 80 శాతానికి పైగా మార్కులు
- ఆహార కల్తీ, ఔషధాల నియంత్రణకు ప్రత్యేక విభాగం
- అమర పోలీసుల కుటుంబాలకు రూ.కోటి నుంచి రూ.2 కోట్ల పరిహారం
- దక్షిణాది రాష్ట్రాల పోలీస్ ప్రాంతీయ సమన్వయ సమావేశాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టోబర్ 23 మహాప్రభ

దక్షిణ భారతదేశాన్ని అత్యంత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. నేరాలకు రాష్ట్రాల సరిహద్దులు అడ్డుకావని, వాటిని సమర్థంగా అరికట్టాలంటే ఉమ్మడి కార్యాచరణ అవసరమని పేర్కొన్నారు. నేరస్తుల సమాచార మార్పిడికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో దక్షిణాది రాష్ట్రాల పోలీసు ప్రాంతీయ సమన్వయ కమిటీ సదస్సుతో

-మిగతా 3 లో





భారత్-చైనా సరిహద్దులో
మళ్లీ ఉద్రిక్తతలు

- ఎల్ఏసీ వెంబడి చైనా సైనికుల కదలికలపై ఆందోళన
- పెట్రోలింగ్ విధానాలను మార్చుకుంటున్న చైనా బలగాలు
- అరుణాచల్‌లో పలుచోట్ల ఎదురెదురుగా ఇరు దేశాల సైనికులు
- సరిహద్దులో శాంతి అత్యంత కీలకమన్న విదేశాంగ శాఖ
- సమస్యల పరిష్కారానికి దౌత్య, సైనిక చర్చలు
- చైనా బలగాలను ఎదుర్కొనేందుకు రంగంలోకి శౌర్య కమాండోలు
- సరిహద్దు భద్రతకు డ్రోన్లు, ప్రత్యేక శిక్షణ
- ఐటీబీపీ డీజీ శత్రుజీత్ కపూర్ కీలక వ్యాఖ్యలు



అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు!

- జైలులో ఉన్నా.. బయట ఉన్నా పోరాటం కొనసాగుతుంది
- సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా స్పష్టీకరణ
- ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ విచారణకు హాజరైన ఇద్దరు నేతలు
- జంతర్‌మంతర్ ఆందోళనపై మరో కేసులో పోలీసుల నోటీసులు
- సీఈసీ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గబోమని వ్యాఖ్యలు

పాక్ సైనికులకు అంత్యక్రియలు చేసింది మేమే!

- కార్గిల్ యుద్ధాన్ని గుర్తుచేస్తూ పాక్‌పై భారత్ ధ్వజం
- సొంత సైనికుల మృతదేహాలనే స్వీకరించని పాకిస్థాన్
- ఇస్లాం సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు చేసిన భారత సైన్యం
- మత విశ్వాసాల గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది?
- ఉగ్రవాద బాధితుల హక్కులను విస్మరిస్తున్నారంటూ అభ్యంతరం
- కశ్మీర్‌లో రహస్య ఖననాలపై ఐరాస నివేదికలో ప్రస్తావన
- నివేదికలోని ఆరోపణలపై స్పందించిన భారత ప్రతినిధి
- ఐరాస వేదికగా పాక్ వైఖరిని ఎండగట్టిన భారత్



ఐరాస అక్టోబర్ 23 మహాప్రభ

మత స్వేచ్ఛ, విశ్వాసాలు, అంత్యక్రియల హక్కుల గురించి మాట్లాడుతున్న పాకిస్థాన్‌పై ఐక్యరాజ్యసమితి వేదికగా భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 1999 కార్గిల్ యుద్ధంలో మరణించిన సొంత సైనికుల మృతదేహాలను కూడా స్వీకరించని పాకిస్థాన్‌కు మత సంప్రదాయాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించింది. ఆనాడు పాక్ సైనికుల మృతదేహాలను భారత సైన్యమే స్వాధీనం చేసుకుని, ఇస్లాం సంప్రదాయాల ప్రకారం సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని గుర్తుచేసింది.

-మిగతా 3 లో

రాహుల్ గాంధీ వర్సెస్
ప్రియాంకా గాంధీ?

- కాంగ్రెస్‌లో విభేధాలున్నాయంటున్న బీజేపీ
- రైహాన్ చిత్ర ప్రదర్శనలో 74 ఫొటోల తొలగింపుతో వివాదం
- అప్రకటిత సెన్సార్‌షిప్ అంటూ కాంగ్రెస్ ఆగ్రహం
- మేనల్లుడి వివాదంపై రాహుల్ మౌనాన్ని ప్రశ్నించిన బీజేపీ
- విభేదాల ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్



ఏఐతో మానవాళి మనుగడకు ముప్పు!

- పదేళ్లలో వినాశనానికి 33 శాతం అవకాశమంటూ హెచ్చరిక
- గూగుల్ మాజీ పరిశోధకుడు అలెక్స్ టర్నర్ సంచలన వ్యాఖ్యలు
- మానవ నియంత్రణ దాటితే తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన
- భద్రతా ప్రమాణాలను విస్మరిస్తున్న టెక్ కంపెనీలపై విమర్శలు





అక్టోబర్ 31లోగా కరువు
మండలాల ప్రకటన!

- రాష్ట్రంలో 358 మండలాల్లో కరువు పరిస్థితులు
- ఎల్‌నినో ప్రభావంపై కేబినెట్ ఉపసంఘం సమీక్ష
- త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం
- తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి
- 324 మండలాల్లో ఆందోళనకరంగా భూగర్భ జలమట్టాలు
- జలాశయాల్లో 470 టీఎంసీలకు 170 టీఎంసీలే నిల్వ
- కరువు నివారణ పనులకు రూ.7 వేల కోట్ల వ్యయం
- ముందస్తు కార్యాచరణకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

హైదరాబాద్ అక్టోబర్ 23 మహాప్రభ

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తలెత్తనున్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలను వేగవంతం చేసింది. అక్టోబర్ 31లోగా కరువు ప్రభావిత మండలాలను ప్రకటించడంతో పాటు పరిస్థితులపై చర్చించేందుకు త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేబినెట్ ఉపసంఘం నిర్ణయించింది. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

-మిగతా 3 లో



కివీస్‌తో రెండో సమరానికి
భారత్ సిద్ధం!

- తొలి టీ20 విజయంతో సమరోత్సాహంలో టీమిండియా
- సిరీస్‌లో ఆధిక్యం పెంచుకోవడమే లక్ష్యం
- గాయంతో రెండో మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ దూరం
- తుది జట్టులో వైభవ్ సూర్యవంశీకి అవకాశం
- బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులకు కసరత్తు
- తొలి ఓటమికి బదులు తీర్చుకోవాలని కివీస్ పట్టుదల
- క్రైస్ట్‌చర్చ్ వేదికగా ఆసక్తికర పోరు
- మధ్యాహ్నం 12:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం

రేవంత్ పాలనకు మరో ఏడాదే!

ఆ తర్వాత తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వమే వస్తుంది

- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషిస్తారు
- కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా కొత్త రాజకీయ శక్తులు
- రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోందని కేటీఆర్ విమర్శ
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని వ్యాఖ్య
- ఎన్నికలు జరిగితే కార్పొరేషన్లలో బీఆర్ఎస్ విజయమని ధీమా
- అంబర్‌పేట బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్ అక్టోబర్ 23 మహాప్రభ

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన మరో ఏడాది మాత్రమే కొనసాగుతుందని, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించి దోపిడీ పాలన సాగిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. దేశ రాజకీయాల్లోనూ త్వరలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని, కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ప్రాంతీయ పార్టీలు బలపడతాయని అభిప్రాయపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

-మిగతా 3 లో

ఢిల్లీని కాదు.. చైనాతో సరిహద్దుల్ని కాపాడండి..

- మోదీపై అభిజీత్ దీప్కే విమర్శలు



అక్టోబర్ 23 మహాప్రభ

బీజేపీ ప్రభుత్వం కాపాడాల్సింది ఢిల్లీని కాదని.. చైనాతో ఇండియా పంచుకుంటున్న సరిహద్దును అని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే అన్నారు. తాజాగా చైనా సరిహద్దులో భారత జవాన్లతో చైనా సైన్యం ఘర్షణకు దిగుతుండటాన్ని దీప్కే తప్పుబట్టారు. సరిహద్దుల్ని కాపాడటానికి వినియోగించాల్సిన సైన్యాన్ని దేశంలో నిరసనల్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం వాడుతోందని దీప్కే విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు.అరుణాచల్ ప్రదేశ్‌లో, ఇండియా-చైనా సరిహద్దులో నిత్యం ఏదో ఒక చోట ఘర్షణ జరుగుతూనే ఉందని తాజాగా ఐటీబీపీ చీఫ్ శత్రుజీత్ కపూర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మన సైన్యానికి, అక్కడ పని చేస్తున్న భారత సైన్యమైన ఐటీబీపీకి మధ్య కొద్ది రోజులుగా నిత్యం ఘర్షణ జరుగుతోందని ఆయన తెలిపారు. ఇక్కడ సరిహద్దు కోసం కేంద్రం కొత్తగా తయారు చేసిన శౌర్య కమాండోలు ధైర్యంగా పని చేస్తున్నట్లు కపూర్ తెలిపారు. ఇప్పుడు ఇదే అంశంపై దీప్కే కేంద్రాన్ని, ప్రధాని మోదీని ప్రశ్నించారు. సైన్యాన్ని వాడుకోవడంలో కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటని దీప్కే నిలదీశారు.దేశ సరిహద్దుల్ని రక్షించాల్సిన సైన్యాన్ని సొంత ప్రజలు నిరసన చేయకుండా వాడటం వల్లే చైనా సరిహద్దులో ఘర్షణ జరుగుతోందన్నారు. సొంత ప్రజల్ని అణచివేసేందుకు మోదీ దేశ భద్రతను పణంగా పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం రక్షించాల్సింది ఢిల్లీని కాదని.. సరిహద్దుల్ని అని దీప్కే సూచించారు. శాంతియుత నిరసనల్ని అడ్డుకోవడం సరికాదన్నారు. మరోవైపు సరిహద్దులో చైనాతో చెలరేగుతున్న ఘర్షణపై కాంగ్రెస్ పార్టీ, శివసేన యూబీటీలు కూడా కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం అని విమర్శిస్తున్నాయి.

అమితాబ్ ఇంటికి బాంబు బెదిరింపు!

- ముంబై మేయర్ కార్యాలయానికీ బెదిరింపు మెయిల్
- అక్టోబర్ 31న పాఠశాలపై దాడి చేస్తామంటూ హెచ్చరిక
- నవంబర్ 27న దిల్జీత్ సంగీత ప్రదర్శన లక్ష్యమని సందేశం
- నగరంలో హైఅలర్ట్ ప్రకటించిన ముంబై పోలీసులు
- బెదిరింపు మెయిల్‌పై ముమ్మర దర్యాప్తు



ముంబై:అక్టోబర్ 23 మహాప్రభ

బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ నివాసంతో పాటు ముంబై మేయర్ కార్యాలయం, ప్రముఖ గాయకుడు దిల్జీత్ దోసాంజి సంగీత ప్రదర్శనపై దాడులు చేస్తామంటూ వచ్చిన బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. ముంబై మేయర్ రీతూ తవాడేకు పంపిన మెయిల్‌లో మేయర్ కార్యాలయం వద్ద బాంబు పేలుడు సంభవిస్తుందని హెచ్చరించారు. డిప్యూటీ మేయర్ సంజయ్ ఘాడీకి కూడా బెదిరింపులు అందాయి. అక్టోబర్ 31న ఓ పాఠశాలపై గ్రేనేడ్ దాడి చేస్తామని, జూహూలోని అమితాబ్ బచ్చన్ నివాసం జల్సాపై అక్టోబర్ 31 నుంచి నవంబర్ 27 మధ్య దాడి చేస్తామని సందేశంలో పేర్కొన్నారు. నవంబర్ 27న మహాలక్ష్మీ రేస్‌కోర్సు ప్రాంతంలో జరగనున్న దిల్జీత్ దోసాంజి సంగీత ప్రదర్శనను కూడా లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో పోలీసులు నగరంలో అప్రమత్తత ప్రకటించారు. బెదిరింపు సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని మేయర్ కార్యాలయంలో విస్తృత తనిఖీలు చేపట్టాయి. అయితే ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. మేయర్ కార్యాలయం పరిసరాల్లో భద్రతను పెంచడంతో పాటు బెదిరింపుల్లో ప్రస్తావించిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఖలిస్థానీ పేరుతో ఈ హెచ్చరికలు వచ్చినట్లు సమాచారం ఉన్నప్పటికీ, వాటిని ఎవరు పంపారనే విషయంపై స్పష్టత రాలేదు. మెయిల్ మూలాలను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తున్నారు.

నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అండ

-పోటీ పరీక్షల అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
-కొత్తకోటలో కానిస్టేబుల్, ఎస్ఐ అభ్యర్థులకు విద్యా సహకారం.. ఎమ్మెల్యే ఆదేశాలతో మెటీరియల్ అందజేసిన జి. భాస్కర్‌రెడ్డి



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 23 మహాప్రభ కొత్తకోట

ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) ముందడుగు వేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన విద్యా సహకారం అందించాలనే లక్ష్యంతో ఆయన ఆదేశాల మేరకు కొత్తకోటలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు జి. భాస్కర్‌రెడ్డి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న స్టడీ సెంటర్‌లో కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఈ మెటీరియల్‌ను అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. నిర్దేశించుకున్న లక్ష్యంపై ఏకాగ్రతతో కృషి చేస్తే ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం సాధ్యమని పేర్కొన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన ప్రోత్సాహం, విద్యా సహకారం అందించడం కీలకమని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలవడం, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ఎమ్మెల్యే +వీ= సేవా దృక్పథంలో భాగమని తెలిపారు. యువత భవిష్యత్తుకు బాటలు వేసేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

స్టడీ మెటీరియల్ అందుకున్న అభ్యర్థులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ సాధనలో తమకు అందించిన సహకారం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రేమించండి.. కానీ గర్ల్‌ఫ్రెండ్‌ను తల్లిని చేసి వదిలేయొద్దు.

- అబ్బాయిలకు యూపీ గవర్నర్ కీలక సూచన!



అక్టోబర్ 23 మహాప్రభ

ప్రేమ, వివాహబంధంపై యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్ వ్యాఖ్యలు మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లక్నోలోని ఓ ప్రైవేటు కళాశాల ఏడో స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆమె.. ప్రేమ పేరుతో ఓ అమ్మాయితో బంధం ఏర్పరచుకుని, ఆమె తల్లయ్యాక ఒంటరిగా వదిలేయడం సరికాదని అన్నారు. ప్రేమలో ఉండటంలో తప్పు లేదని, అయితే పెళ్లి చేసుకుంటానని మాటిస్తే దాన్ని నిలబెట్టుకోవాలని యువతకు సూచించారు. ప్రేమిస్తే ప్రేమించండి.. కానీ ప్రేమ పేరుతో అమ్మాయిని తల్లిని చేసి మోసం చేయకండి అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి."గర్ల్‌ఫ్రెండ్ ఉండటంలో తప్పు లేదు. కానీ, పెళ్లి చేసుకుంటానని మాటిస్తే ఆ మాటను నిలబెట్టుకోవాలి" అని ఆనందీబెన్ పటేల్ స్పష్టం చేశారు. చిన్న వయసులోనే బాలికలు తల్లులవడం, ఆ తర్వాత వారి భాగస్వాములు వారిని విడిచిపెట్టడం ఆందోళనకరమని అన్నారు. "13-14 ఏళ్ల వయసులో ఓ అమ్మాయిని తల్లిని చేసి, ఆ తర్వాత ఆమెను ఒంటరిగా వదిలేయడం సరికాదు" అని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. అయితే ప్రభుత్వ చర్యలతోపాటు సమాజం కూడా తన బాధ్యతను గుర్తించాలని సూచించారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య సంబంధానికి మాత్రమే పరిమితం కాదని గవర్నర్ అన్నారు. దాంతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా వస్తాయని గుర్తుచేశారు. యువత ముందుగా ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదగాలని, కుటుంబాన్ని పోషించే స్థాయికి చేరుకున్న తర్వాతే పెళ్లి గురించి ఆలోచించాలని సూచించారు. భవిష్యత్తులో కలిసి జీవించాలనే హామీలు ఇచ్చే ముందు వాటి పరిణామాలను అర్థం చేసుకోవాలని, భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకోకుండా ఆచితూచి వ్యవహరించాలని హితవు పలికారు. ఆనందీబెన్ పటేల్ గతంలోనూ సంబంధాలు, కుటుంబ విలువలపై చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. అమ్మాయిలు కెరీర్ కంటే ముందు మంచి తల్లిగా మారాలని గతంలో ఆమె చేసిన సూచనలు వివాదాస్పదమయ్యాయి. అలాగే 2025 అక్టోబరులో బల్లియా, వారణాసిలో జరిగిన విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో మాట్లాడుతూ.. యువతులు సహజీవన సంబంధాల్లోకి వెళ్లే ముందు వాటి పరిణామాలను ఆలోచించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన కొన్ని వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమయ్యాయి.

యూపీలో పొత్తుకు సీట్ల పీటముడి!

- సమాజ్‌వాదీ పార్టీతో పొత్తుకు కాంగ్రెస్ ప్రయత్నాలు
- 403 స్థానాల్లో 200 సీట్లు కావాలంటూ ప్రతిపాదన
- గతంలో 50 సీట్లకే అంగీకరించిన ఎస్పీ
- సీట్ల సర్దుబాటుపై ప్రియాంకాగాంధీ సమాలోచనలు
- కాంగ్రెస్ డిమాండ్‌పై అఖిలేశ్ నిర్ణయంపై ఉత్కంఠ



లక్నో:అక్టోబర్ 23 మహాప్రభ

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రతిపక్ష పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అంశం చర్చనీయాంశంగా మారింది. అధికార బీజేపీని ఎదుర్కొనేందుకు సమాజ్‌వాదీ పార్టీతో పొత్తు కొనసాగించాలని భావిస్తున్న కాంగ్రెస్ ఏకంగా 200 అసెంబ్లీ స్థానాలను కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో మొత్తం 403 అసెంబ్లీ స్థానాలు ఉండగా, దాదాపు సగం సీట్లను తమకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే ఈ డిమాండ్‌పై ఇరు పార్టీల నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. గతంలో కాంగ్రెస్‌కు 50 స్థానాలు కేటాయించేందుకు సమాజ్‌వాదీ పార్టీ సుముఖత వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అప్పట్లో కాంగ్రెస్ 150 సీట్లు కోరగా, ఎస్పీ అందుకు అంగీకరించలేదని సమాచారం. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ గతంలో తమ పార్టీ 350 స్థానాల్లో, కాంగ్రెస్ 53 స్థానాల్లో పోటీ చేసే ప్రతిపాదనను ప్రస్తావించారు. తాజాగా కాంగ్రెస్ డిమాండ్ 200 సీట్లకు పెరిగినట్లు ప్రచారం జరుగుతుండటంతో సీట్ల సర్దుబాటు వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకాగాంధీ ఉత్తరప్రదేశ్ పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికల సన్నాహాలు, పొత్తులు, సీట్ల పంపకాలపై చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తాజా ప్రతిపాదనపై అఖిలేశ్ యాదవ్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2027 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల మధ్య పొత్తు చర్చలు రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తాజా అక్టోబర్ 23 కథనాల ప్రకారం కాంగ్రెస్ 170 నుంచి 180 స్థానాల జాబితాను చర్చలకు అందించినట్లు సమాచారం. 200 సీట్ల డిమాండ్‌పై వార్తలు వచ్చినప్పటికీ, ఆ సంఖ్యలను అఖిలేశ్ యాదవ్ ధ్రువీకరించలేదు. సీట్ల పంపకంపై తుది ఒప్పందం ఇంకా కుదరలేదు

కందూరు పెద్దవాగుకు కృష్ణా జలాలు విడుదల చేయాలి

-నీటి కోసం రైతుల పాదయాత్ర.. ప్రభుత్వంపై ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శలు
-నిజలపూర్ నుంచి కందూరు వరకు రైతుల పాదయాత్ర.. అడ్డాకుల మండలంలో ముగింపు
-36 చెక్‌డ్యామ్‌లు, ఘనపురం కెనాల్ పనులతో సాగునీటి వసతులు కల్పించామని మాజీ ఎమ్మెల్యే వెల్లడి
-పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆరోపణ
-కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులకు కృష్ణా జలాలు పారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 23 మహాప్రభ

అడ్డాకుల: కందూరు పెద్దవాగులో కృష్ణా జలాలు పారించి రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన పాదయాత్ర అడ్డాకుల మండలం కందూరు వద్ద ముగిసింది. నిజలపూర్ నుంచి కందూరు వరకు సాగిన ఈ పాదయాత్రలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ఆశీర్వాదంతో కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులను జీవనదులుగా మార్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో 36 చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో పాటు ఘనపురం కెనాల్ కోసం రూ.115 కోట్లు మంజూరు చేయించి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కరివెన కింద ఆయకట్టు ప్రతిపాదన ఉన్నప్పటికీ కేసీఆర్ మరోసారి నిధులు కేటాయించారని గుర్తుచేశారు.

కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం విఫలం

కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు. కృష్ణా జలాలు ఏపీకి తరలిపోతున్నాయని, సీఎం సొంత జిల్లాలోనే సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని



అన్నారు. కృష్ణా నీరు ఏపీకి చేరితే అక్కడి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తుంగభద్ర జలాల్లోనూ నీటి పంపిణీ విషయంలో అన్యాయం జరుగుతోందని, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆర్డీఎస్ ఆయకట్టుకు నీరు అందడం లేదని ఆరోపించారు. సొంత జిల్లాకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి స్పందించడం లేదని విమర్శించారు.

చెక్‌డ్యామ్‌లు ఎండిపోవడంపై ఆందోళన

గతంలో దేవరకద్ర నియోజకవర్గంలో ఎనిమిదేళ్ల పాటు కృష్ణా జలాలు పారించామని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సరళాసాగర్ ప్రాజెక్టును సైతం కృష్ణా నీటితో నింపామని, వేలాది బోర్లు రీఛార్జ్ అయ్యాయని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో వాగుల్లో నీటి ప్రవాహాలు కనిపించేవని, ప్రస్తుతం వర్షాకాలంలోనే చెక్‌డ్యామ్‌లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఒడిసిపట్టి సాగునీటి అవసరాలకు వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి

రైతులకు విద్యుత్ సరఫరా, పంటల కొనుగోలు, యూరియా పంపిణీ, రైతు భరోసా, బీమా, రుణమాఫీ వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు.

దేవరకద్ర నియోజకవర్గంలో ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, వాగుల్లో ఇసుక తవ్వకాల కారణంగా నీటి నిల్వలు తగ్గుతున్నాయని ఆరోపించారు. ఇసుక మాఫియాను అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కలెక్టర్, ఎస్పీకి తెలిసినా స్పందించడం లేదని విమర్శించారు.

కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులకు కృష్ణా జలాలు అందించి రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాలని పాదయాత్రలో పాల్గొన్న రైతులు డిమాండ్ చేశారు.

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం!

(మొదటి తరువాయి)

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని ఆయన విమర్శించారు. బీజేపీతో ఆ పార్టీకి ఉన్న సన్నిహిత సంబంధాలకు ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపిస్తామని గతంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఒప్పందం ఉందన్నవి కాంగ్రెస్ నేత చేసిన రాజకీయ ఆరోపణలు కాగా, దీనిపై సంబంధిత పార్టీల స్పందన ఈ ప్రకటనలో ప్రస్తావించలేదు.

పాక్ సైనికులకు అంత్యక్రియలు చేసింది మేమే!

(మొదటి తరువాయి)

ఉగ్రవాదుల హక్కులపై ఆందోళన వ్యక్తం చేస్తున్న నివేదికలో ఉగ్రవాద బాధితుల హక్కులకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని భారత్ తప్పుబట్టింది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా చర్యల్లో మరణించిన వారి మృతదేహాలను కుటుంబాలకు అప్పగించకుండా మారుమూల ప్రాంతాల్లో రహస్యంగా ఖననం చేస్తున్నారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని మత స్వేచ్ఛ, విశ్వాసాలపై ఐరాస ప్రత్యేక నివేదికకర్త నజీలా ఘనియా తన మధ్యంతర నివేదికలో పేర్కొన్నారు. ఈ చర్యలు ప్రధానంగా ముస్లింలను ప్రభావితం చేస్తున్నాయని, వారి మత సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఈ నివేదికపై గురువారం జరిగిన చర్చలో ఐరాసలో భారత శాశ్వత మిషన్ ప్రథమ కార్యదర్శి భావిక మంగళానందన్ స్పందించారు. కార్గిల్ యుద్ధంలో తమ సైనికుల ప్రమేయాన్ని పాకిస్థాన్ అంగీకరించకపోయినా, భారత సైన్యం మానవతా దృక్పథంతో వారి మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిందని తెలిపారు. మత విశ్వాసాలను గౌరవించడంలో భారత్ తన బాధ్యతను నిర్వర్తించిందని స్పష్టం చేశారు. ఉగ్రవాద బాధితుల హక్కులను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఐరాస వేదికగా భారత్ స్పష్టం చేసింది.

రేవంత్ పాలనకు మరో ఏడాదే!

(మొదటి తరువాయి)

ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. దేశాన్ని బీజేపీ సంక్షోభంలోకి నెడుతోందని, మరోవైపు కాంగ్రెస్ ప్రజలకు ప్రత్యామ్నాయ రాజకీయ ఎజెండాను అందించలేకపోతోందని కేటీఆర్ విమర్శించారు. ప్రధాని మోదీ పాలనతో పాటు రాహుల్‌గాంధీ రాజకీయ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కేసీఆర్ గతంలో చెప్పిన రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ అన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని, ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తప్పదని వ్యాఖ్యానించారు. గతంలో బీఆర్ఎస్ సాధించిన విజయాలను పునరావృతం చేస్తామని, కార్పొరేషన్లలో పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని, పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరు!

- జైలులో ఉన్నా.. బయట ఉన్నా పోరాటం కొనసాగుతుంది
- సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా స్పష్టీకరణ
- ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ విచారణకు హాజరైన ఇద్దరు నేతలు
- జంతర్‌మంతర్ ఆందోళనపై మరో కేసులో పోలీసుల నోటీసులు
- సీఈసీ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గబోమని వ్యాఖ్యలు



న్యూఢిల్లీ

తమను అరెస్టు చేసినంత మాత్రాన సీజేపీ చేపట్టిన ఉద్యమం ఆగిపోదని ఆ పార్టీ అగ్రనేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా స్పష్టం చేశారు. పార్టీ నాయకులు జైలులో ఉన్నా, బయట ఉన్నా ప్రజల తరఫున పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. అక్టోబర్ 13న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ఆందోళన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు జారీ చేసిన సమన్ల మేరకు శుక్రవారం ఇద్దరు నేతలు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణచివేయలేరని పేర్కొన్నారు. తాము నాయకులం కాదని, దేశ ప్రజలు తమకు అప్పగించిన వ్యవస్థకు సంరక్షకులం మాత్రమేనని రాంకా, దాస్ వ్యాఖ్యానించారు. తమకు చేతనైనంత మంచి చేయాలన్నదే లక్ష్యమని చెప్పారు. అరెస్టుల కారణంగా వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో మరింత దగ్గరగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. నాయకులను అరెస్టు చేస్తే ఉద్యమం ఎలా కొనసాగుతుందని మీడియా ప్రశ్నించగా, వ్యక్తులను నిర్బంధించినా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 13న సీజేపీ ఆధ్వర్యంలో జంతర్‌మంతర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలతో రాంకా, దాస్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో వారం రోజులకు పైగా తిహార్ జైలులో ఉన్నారు. గత బుధవారం కోర్టు బెయిల్ మంజూరు చేయగా, అదే రోజు మరో కేసులో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఇద్దరూ విచారణకు హాజరయ్యారు. తమపై కేసులు నమోదైనా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు వెల్లడించారు.

రాహుల్ గాంధీ వర్సెస్ ప్రియాంకా గాంధీ..



న్యూఢిల్లీ

కాంగ్రెస్ పార్టీలో అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ మధ్య విబేధాలున్నాయా..? బీజేపీ మాత్రం ఇది నిజమే అని ప్రచారం చేస్తోంది. ప్రియాంకా, రాహుల్ మధ్య అంతర్గత విబేధాలు చోటు చేసుకున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మేరకు బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఈ అంశంపై కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ఇటీవల ప్రియాంకా గాంధీ తనయుడు, రాహుల్ గాంధీ మేనల్లుడు రైహాన్ వాద్రా విజువల్ అర్టిస్ట్, ఫొటోగ్రాఫర్ అనే సంగతి తెలిసిందే.అతడి చిత్రాలతో ఢిల్లీలోని బికనీర్ హౌస్‌లో 'నో ఐడియా ఈజ్ ఫైనల్' పేరుతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అయితే, ఈ ప్రదర్శనలో ఉంచిన 105 చిత్రాలలో 74 ఫోటోలను ఎగ్జిబిషన్ నిర్వాహకులు తొలగించారు. వాటిలో యువత నిరసనలు, రాజకీయ అంశాలకు సంబంధించినవి ఉన్నాయని, అందువల్లే వాటిని తొలగించామని నిర్వాహకులు వివరణ ఇచ్చారు. దీనిపై రైహాన్ తల్లి ప్రియాంక గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఇది అప్రకటిత సెన్సార్‌షిప్ అని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ వివాదం రాజకీయ అంశంగా మారింది. ఇంత వివాదం జరిగినా ఈ అంశంపై రాహుల్ గాంధీ ఒక్క ట్వీట్ కూడా వేయలేదు.

సమన్వయంతోనే నేరాల కట్టడి

(మొదటి తరువాయి)

పాటు డీజీపీల సమావేశాన్ని సీఎం ప్రారంభించి మాట్లాడారు. పోలీసు వ్యవస్థపై చేసే ఖర్చును సమాజ భద్రత, మెరుగైన భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడిగా భావించాలని అన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న సాంకేతిక మౌలిక సదుపాయాలను పొరుగు రాష్ట్రాలతో పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి, వామపక్ష తీవ్రవాద హింసను అరికట్టడంలో తెలంగాణ పోలీసులు విశేష ఫలితాలు సాధిస్తున్నారని సీఎం తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు హైదరాబాద్ పోలీసు వ్యవస్థను హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్లుగా విభజించామని వివరించారు. నేరాల స్వభావానికి అనుగుణంగా హైడ్రా, ఈగల్, టీజీసీఎస్‌బీ, టీజీ టీమార్చ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగం పనితీరుకు కేంద్ర ప్రభుత్వం 80



శాతానికి పైగా మార్కులు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన సొమ్మును తిరిగి అందించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొన్నారు. ఆహార కల్తీని అరికట్టడంతో పాటు ఔషధాల నియంత్రణను బలోపేతం చేసేందుకు అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో టీజీసీఎఫ్ విభాగాన్ని ప్రారంభించామని తెలిపారు. చెరువులు, జలవనరుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ, ప్రజా ఆస్తుల రక్షణలో హైడ్రా కీలకంగా పనిచేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు హోదా, సర్వీసు ఆధారంగా రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు పరిహారం అందిస్తున్నామని వెల్లడించారు. ఇంటి స్థలంతో పాటు అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ ఎంఏ సలీమ్, తమిళనాడు డీజీపీ మహేష్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలిని సింగ్, లక్షద్వీప్ ఏడీజీ బి.శంకర్ జైస్వాల్, కేరళ ఐజీ అజీతా బేగం, ఆంధ్రప్రదేశ్ ఐజీపీ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 31లోగా కరువు మండలాల ప్రకటన!

(మొదటి తరువాయి)

అధ్యక్షతన జరిగిన కేబినెట్ ఉపసంఘం తొలి సమావేశంలో కరువు నివారణ, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరా, ఉపాధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. కరువు తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాలతో పాటు 20 శాతానికి మించి ప్రభావం ఉన్న మండలాల పరిస్థితులను శాస్త్రీయంగా విశ్లేషించి, నిబంధనల ప్రకారం సిఫార్సులు సిద్ధం చేయాలని అధికారులను భట్టి ఆదేశించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు. అత్యవసర అవసరాలకు ఆర్థిక శాఖ నిధులు అందించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత నీటి ఎద్దడి నేపథ్యంలో వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం సమీక్షలు నిర్వహించి కరువు నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. భూగర్భ జలమట్టాలు, వేసవి తీవ్రతకు సంబంధించిన వివరాలను క్రమం తప్పకుండా వెల్లడించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నీటి సంరక్షణ, వ్యవసాయ సలహాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సుమారు రూ.7 వేల కోట్లతో కరువు నివారణ పనులు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమివ్వాలని, కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులకు అత్యవసర నిధులు అందుబాటులో ఉంచాలని సూచించారు. చెరువుల్లో నీరు తగ్గుతున్న నేపథ్యంలో చేపల సంరక్షణకు చర్యలు చేపడుతున్నామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. పశువుల కోసం గ్రామాల్లో నీటితొట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 358 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. తక్కువ వర్షపాతం, సాగు విస్తీర్ణం 50 శాతం కంటే తక్కువగా ఉండటం వంటి ప్రమాణాల ఆధారంగా ఈ అంచనాకు వచ్చినట్లు తెలిపారు. అక్టోబర్ 31లోగా కరువు మండలాల జాబితాను కేంద్రానికి సమర్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాల్లో వర్షపాతం లోటు ఉండగా, 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందన్నారు. 324 మండలాల్లో భూగర్భ జలమట్టాలు ఆందోళనకరంగా ఉన్నాయని వివరించారు. రాష్ట్ర జలాశయాల్లో మొత్తం 470 టీఎంసీల సామర్థ్యానికి ప్రస్తుతం 170 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. సింగూరు జలాశయంలో నీటి కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లా కలెక్టర్‌కు అత్యవసర నిధుల కింద రూ.కోటి విడుదల చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారత్-చైనా సరిహద్దుల్లో మళ్లీ ఉద్రిక్తతలు

-చైనా పెట్రోలింగ్ తీరుపై భారత్ ఆందోళన
-అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న ముఖాముఖి పరిస్థితులు
-సరిహద్దుల్లో శాంతి తప్పనిసరన్న విదేశాంగ శాఖ



న్యూఢిల్లీ:

భారత్–చైనా సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్తతలు తెరపైకి వచ్చాయి. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి చైనా సైనికులు గతంలో అనుసరిస్తున్న పెట్రోలింగ్ విధానాలకు భిన్నంగా వ్యవహరించడం వల్ల అప్పుడప్పుడు పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత నెలకొనడం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొంది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో పలు ప్రాంతాల్లో చైనా సైనికులతో భారత దళాలకు ఎదురెదురుగా తలపడే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ వెల్లడించిన నేపథ్యంలో కేంద్రం స్పందించింది. చైనా బలగాలు గతంలో ఇరు పక్షాల మధ్య ఉన్న పెట్రోలింగ్ విధానాలకు భిన్నంగా వ్యవహరించినప్పుడు సరిహద్దు పరిస్థితులు ఎప్పటికప్పుడు ప్రభావితమవుతున్నాయని జైస్వాల్ తెలిపారు. ఎల్ఏసీ వెంబడి నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు, అపార్థాలు మరియు తప్పుడు అంచనాలను నివారించేందుకు ఇరు దేశాలు ఇప్పటికే ఉన్న దౌత్య, సైనిక మార్గాల ద్వారా చర్చలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. సరిహద్దు నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు ఎల్ఏసీపై పరస్పర అవగాహన పెంచుకునే అంశాలను కూడా భారత్, చైనా చర్చించేందుకు అంగీకరించాయని ఆయన వెల్లడించారు. అయితే, అరుణాచల్ ప్రదేశ్‌లో చోటుచేసుకున్న తాజా ముఖాముఖి ఘటనలకు సంబంధించిన నిర్దిష్ట వివరాలపై స్పందించకుండా, ఆ అంశాలను రక్షణ మంత్రిత్వ శాఖను అడగాలని సూచించారు.

రంగంలోకి 'శౌర్య' కమాండోలు

మరోవైపు, అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ)తో భారత దళాలకు ఎదురెదురుగా తలపడే పరిస్థితులు ఇంకా కొనసాగుతున్నాయని ఐటీబీపీ చీఫ్ శత్రుజీత్ కపూర్ గురువారం వెల్లడించారు. రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఐటీబీపీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక శిక్షణ, ఆధునిక సాంకేతికత అవసరమని పేర్కొన్నారు. సరిహద్దు బెటాలియన్లలో డ్రోన్ విభాగాలను ఏర్పాటు చేసినట్లు, గాల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణ తరహా పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక స్ట్రైక్ శిక్షణా కార్యక్రమాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. చైనా బలగాలతో కొనసాగుతున్న ముఖాముఖి పరిస్థితుల్లో శౌర్య కమాండోలు తమ సామర్థ్యాలను ప్రదర్శించారని కూడా ఆయన పేర్కొన్నారు. 2020లో గాల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత భారత్–చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనంతరం సరిహద్దు సమస్యల పరిష్కారం, సైనిక బలగాల ఉపసంహరణ, ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ దిశగా ఇరు దేశాలు పలు చర్చలు చేపట్టాయి. 2024 అక్టోబర్‌లో తూర్పు లద్దాఖ్‌లోని దెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో సైనిక బలగాల ఉపసంహరణకు సంబంధించి ఇరు దేశాలు అవగాహనకు వచ్చాయి. అయినప్పటికీ, సరిహద్దులో అప్పుడప్పుడు తలెత్తుతున్న ఉద్రిక్తతలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్ఏసీ వెంబడి శాంతి, ప్రశాంతతను కాపాడుకోవడంతో పాటు దౌత్య, సైనిక చర్చలను కొనసాగించడం అత్యవసరమని భారత్ మరోసారి స్పష్టం చేసింది.

కివీస్‌తో రెండో సమరానికి భారత్ సిద్ధం!

క్రైస్ట్‌చర్చ్: న్యూజిలాండ్ పర్యటనను ఘన విజయంతో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య రెండో టీ20 జరగనుంది. తొలి మ్యాచ్‌లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డు విజయాన్ని అందుకున్న శ్రేయస్ అయ్యర్ సేన అదే జోరును కొనసాగించాలని పట్టుదలతో ఉంది. మరోవైపు తొలి మ్యాచ్‌లో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకోవాలని ఆతిథ్య న్యూజిలాండ్ భావిస్తోంది. తొలి టీ20లో భారత బౌలర్లు ఆశించిన స్థాయిలో రాణించకపోయినా బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో జట్టును గెలిపించారు. సంజూ శాంసన్ 67 పరుగులతో శుభారంభం అందించగా, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 42 పరుగులతో ఆకట్టుకున్నాడు. చివర్లో నమన్ ధీర్ కేవలం 15 బంతుల్లో అజేయంగా 42 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. దీంతో సిరీస్‌లో భారత్ 1–0 ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టీ20కి ముందు భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ ఇషాన్ కిషన్ తొడ కండరాల గాయంతో మ్యాచ్‌కు దూరమైనట్లు బీసీసీఐ వెల్లడించింది. అతడి స్థానంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. వైభవ్ తుది జట్టులోకి వస్తే అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశముంది. దీంతో సంజూ శాంసన్ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగవచ్చు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మతో పాటు ఆల్‌రౌండర్లు నమన్ ధీర్, అక్షర్ పటేల్‌పైనా జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. తొలి మ్యాచ్‌లో ధాటిగా ఆడిన నమన్ ధీర్ మరోసారి కీలకంగా మారనున్నాడు. బౌలింగ్ విభాగంలో భువనేశ్వర్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. తొలి మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించుకున్న బౌలర్లు ఈసారి పుంజుకోవాలని భావిస్తున్నారు. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో లోపాలను సరిదిద్దుకుని బరిలోకి దిగనుంది. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభం కానుంది.

భారత్ అంచనా తుది జట్టు: అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, నమన్ ధీర్, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, భువనేశ్వర్ కుమార్, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్ యాదవ్.

న్యూజిలాండ్ అంచనా తుది జట్టు: ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, జాకబ్స్, బ్రాస్‌వెల్, మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), నాథన్ స్మిత్, మాట్ హెన్రీ, మిల్నే, లోకీ ఫెర్గ్యూసన్

ఏఐతో మానవాళి మనుగడకు ముప్పు!

- పదేళ్లలో వినాశనానికి 33 శాతం అవకాశమంటూ హెచ్చరిక
- గూగుల్ మాజీ పరిశోధకుడు అలెక్స్ టర్నర్ సంచలన వ్యాఖ్యలు
- మానవ నియంత్రణ దాటితే తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన
- భద్రతా ప్రమాణాలను విస్మరిస్తున్న టెక్ కంపెనీలపై విమర్శలు



న్యూఢిల్లీ

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత భవిష్యత్తులో మానవాళి మనుగడకే ముప్పుగా మారే ప్రమాదముందని గూగుల్ డీప్‌మైండ్ మాజీ పరిశోధకుడు అలెక్స్ టర్నర్ హెచ్చరించారు. రాబోయే పదేళ్లలో ఏఐ కారణంగా మానవాళి అంతమయ్యే అవకాశం 33 శాతం ఉందని ఆయన అంచనా వేశారు. శుక్రవారం ఢిల్లీలో మాట్లాడుతూ మానవుల ఆదేశాలు లేకుండానే ఏఐ వ్యవస్థలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకుంటే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏఐ అభివృద్ధిపై తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే భద్రతా చర్యలపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో పోటీ కారణంగా ప్రముఖ కంపెనీలు ఏఐ భద్రతా ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తున్నాయని టర్నర్ ఆరోపించారు. ఆధునిక ఏఐ వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయో, ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాయో వాటిని రూపొందించిన శాస్త్రవేత్తలు కూడా పూర్తిస్థాయిలో అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. ఒక ఏఐ వ్యవస్థను పర్యవేక్షించేందుకు మరో ఏఐని ఉపయోగించడం సరైన భద్రతా చర్య కాదన్నారు. ఏఐ లక్ష్యాలను మానవ ప్రయోజనాలకు అనుగుణంగా నియంత్రించే వ్యవస్థలు ఇంకా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేదని చెప్పారు. గతంలో పొగాకు, చమురు కంపెనీలు తమ ఉత్పత్తుల వల్ల కలిగే ప్రమాదాలను దాచినట్లే ప్రస్తుతం కొన్ని ఏఐ కంపెనీలు కూడా ముప్పును తక్కువ చేసి చూపుతున్నాయని టర్నర్ విమర్శించారు. ఏఐ ప్రమాదాలపై హెచ్చరికలను తప్పుదోవ పట్టించే ప్రచారంగా చిత్రీకరిస్తున్నాయని ఆరోపించారు. అమెరికా రక్షణ శాఖతో గూగుల్ ఒప్పందం, సైనిక అవసరాలకు ఏఐ వినియోగంలో భద్రతా ప్రమాణాలపై అభ్యంతరాలతోనే తాను డీప్‌మైండ్ నుంచి బయటకు వచ్చినట్లు వెల్లడించారు. ఏఐ అభివృద్ధితో పాటు మానవ నియంత్రణ, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

సంపాదకీయం

అభివృద్ధిని మరిచి అభూరిడాలా?



ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న 'వివేకులు' అబద్ధాలు వండి వడ్డించినంత మాత్రాన, వినేందుకు తెలంగాణ ప్రజలేమీ చెవిలో పూలు పెట్టుకున్న అవివేకులు కాదు. మీ పత్రికలో, మీ చానల్‌లో వస్తున్న వార్తా కథనాల వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలేంటో వారికి బాగా తెలుసు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో వేరు చేసి చూసే విజ్ఞత ప్రజలకు ఉన్నది.

'ఈ నెల 17న 'వెలుగు' దినపత్రిక, వీ6 న్యూస్ చానళ్లలో 'కేసీఆర్ ఫామ్ హౌస్‌కు మళ్లిన కొండపోచమ్మ' అంటూ అసత్యాలతో వండివార్చిన పచ్చి అబద్ధపు, కుట్రపూరితమైన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నాను. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నపుడే మన ప్రజల పొలాలు పండాలె, వాళ్ల గుండె నిండాలనే తపనతో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను బదనాం చేయాలని, కేసీఆర్ వ్యక్తిత్వాన్ని హననం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కంకణం కట్టుకున్నారు. ప్రజల్లో రోజురోజుకూ కేసీఆర్‌కు పెరుగుతున్న తిరుగులేని ప్రజాదరణను తగ్గించాలనే ఒకే ఒక్క మూర్ఖపు ఆలోచనతోనే సీఎం రేవంత్‌రెడ్డి కండ్లల్లో ఆనందం చూడటానికే ఈ తప్పుడు స్టోరీని వండి ప్రజల్లోకి వదిలారని స్పష్టంగా అర్థమవుతున్నది. కాంగ్రెస్ నాయకులు తమకు నచ్చని పత్రికలపై బురదజల్లడం అలవాటు చేసుకున్నారు. అందుకే వారి 'వెలుగు' పత్రిక, 'వీ6' చానల్ పూర్తిగా ఆ పార్టీకి అనుకూలంగా మారిపోయాయి. అవి ప్రజా పక్షం కాదు, రేవంత్‌రెడ్డి పక్షంగా మారిన పక్షపాత పత్రిక, చానల్! రేవంత్ రెడ్డి ఏది మాట్లాడితే అది రాయడానికి, ఆయన భజన చేయడానికి మాత్రమే మీ ఆలోచనా విధానం పరిమితమైంది తప్ప..గతంలో మాదిరిగా ప్రజల కోణంలో వార్తలు రాయాలనే, ప్రజల మన్ననలు పొందాలనే కనీస విలువలు లేకుండా పోయాయి. మీకు నిజంగానే పత్రిక ప్రజల ప్రయోజనాల కోసమే అనే సోయి ఉంటే, పత్రికా స్వేచ్ఛ ఉంటే, ఈ రాష్ట్రంలో ఇవాళ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఎందుకు నోరు విప్పడం లేదు? ఒక పక్క రైతాంగం తాము పండించిన పంటలు ఎండిపోతున్నాయని, కరెంటు కోతలతో అల్లాడిపోతున్నామని గగ్గోలు పెడుతూ రోడ్లెక్కి ఆందోళనలు చేస్తుంటే..ఆ వార్తలు మీ పత్రికలో గానీ, మీ చానల్‌లో గానీ ఎందుకు కనిపించడం లేదు? రైతుల కష్టాలు, ప్రభుత్వ వైఫల్యాలను డైవర్ట్ చేయడానికే కేసీఆర్‌పై ఈ అడ్డగోలు బురదజల్లే కార్యక్రమానికి తెరలేపారా? ఇవాళ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో ముఖ్యమంత్రి బినామీకి సంబంధించిన మెడికవర్ ఆస్పత్రుల్లో సరైన వైద్యం చేయక అనేకమంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి బంధువులు రోడ్లెక్కి న్యాయం చేయాలని ఆందోళనలు చేస్తున్నారు. ఈ హృదయ విదారకమైన వార్తలు మీ దాంట్లో ఎందుకు రావడం లేదు? వీటిని కవర్ చేయకపోవడం వెనుక ఉన్న రహస్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదని మీరు అనుకుంటున్నారా? మీరు రాసిన ఆ 58 ఎకరాల 'పాండురంగ చెరువు' కథనం వెనుక ఉన్న అసలు నిజం ఏమిటో మీకు తెలుసా? 15 టీఎంసీల భారీ సామర్థ్యంతో నిర్మించిన కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ ద్వారా 5 జిల్లాలు, 10 నియోజకవర్గాల్లోని 2 లక్షల 85 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. మెదక్, గజ్వేల్, దుబ్బాక, ఆలేరు, మల్కాజిగిరి ప్రాంతాల పరిధిలో సుమారు 170 కిలోమీటర్ల మేర 750 చెరువులను నింపేలా ఒక బృహత్తర ప్రణాళికను కేసీఆర్ ఆనాడే సిద్ధం చేశారు. అందులో భాగంగానే, 2015లోనే నాటి కేసీఆర్ ఎర్రవెల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ జిల్లా 'గంగాదేవిపల్లి' గ్రామం ఏ రకంగానైతే ఆదర్శంగా నిలిచిందో..అదే మాదిరిగా ఎర్రవెల్లిలో కూడా సామూహిక వ్యవసాయం జరగాలని, అందరికీ నీళ్లు అందాలని ఆనాడే సంకల్పించి ఆ చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ జిల్లా 'గంగాదేవిపల్లి' గ్రామం ఏ రకంగానైతే ఆదర్శంగా నిలిచిందో.. అదే మాదిరిగా ఎర్రవెల్లిలో కూడా సామూహిక వ్యవసాయం జరగాలని, అందరికీ నీళ్లు అందాలని ఆనాడే సంకల్పించి ఆ చెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేశారు. గతంలో ఆ ప్రాంతమంతా గుక్కెడు నీళ్లకు తల్లడిల్లిన డ్రై ఏరియా. పంటలు పండక, భూములన్నీ పడావు పడి ఉండేది. గతంలో ఆ ప్రాంతమంతా గుక్కెడు నీళ్లకు తల్లడిల్లిన డ్రై ఏరియా. పంటలు పండక, భూములన్నీ పడావు పడి ఉండేది. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, కొండపోచమ్మ సాగర్ నిర్మించి, దాని కింద ఉన్న చెరువులను పునరుద్ధరించి, విస్తరించి ఆనాడు ప్రజలకు సాగునీరు అందించడానికి భగీరథ ప్రయత్నం చేస్తే..మీ మూర్ఖపు ఆలోచనలతో ఇవాళ దాన్ని కేసీఆర్ ఫామ్‌హౌస్ కోసమే కట్టారంటూ తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారు. అభివృద్ధి వెలుగులను చూడకుండా, కాంగ్రెస్‌కు అలవాటైన చీకటి వార్తలు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న మీ యాజమాన్యంలోని పత్రికలో, మీ చానల్‌లో వస్తున్న వార్తా కథనాల వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలేమిటో ప్రజలకు బాగా తెలుసు. ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో వేరు చేసి చూసే విజ్ఞత ప్రజలకు ఉన్నది ఇప్పటికైనా మీరు అసత్యాలతో రాసిన ఆ వార్త తప్పుడు సమాచారంతో రాశామని అంగీకరిస్తూ మరో వార్త రాయాలి. దీంతోపాటుగా కేసీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.ఇది 'అబద్ధపు కథనం' అని మీ పత్రికలోనే ప్రత్యేకంగా సవరణ వార్త ప్రచురించే వరకు మా న్యాయపోరాటం ఆగదు. మీపై ఇప్పటికే న్యాయపరంగా చర్యలు తీసుకోవడానికి, కోర్టులో కేసు వేయడానికి మా పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధమైంది. ఇలాంటి అసత్యపు, అడ్డగోలు ప్రచారాలు చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తే భవిష్యత్తులో ఊరుకునే ప్రసక్తే లేదు. 420 హామీలను నమ్మి, కాంగ్రెస్‌ను గద్దెనెక్కించిన ఈ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు రోడ్ల మీదికొచ్చి ఆందోళనలు చేస్తున్నారు. అవేమీ పట్టనట్లుగా మీరు ఆ వార్తలనే ప్రసారం చేయడం లేదు, ప్రచురించడం లేదు. ఇప్పటికైనా మీరు ప్రజల పక్షం వహించి సమస్యలను ప్రసారం చేయకపోతే, త్వరలోనే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై బీజేపీ ప్రత్యేక దృష్టి.

. -ఎమ్మెల్సీ విజయమే లక్ష్యంగా దేవరకద్రలో సన్నాహక సమావేశం

-అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి -- కొండ ప్రశాంత్ రెడ్డి





దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 23 మహాప్రభ

దేవరకద్ర: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీల పనితీరు, నాయకులు, కార్యకర్తలకు అప్పగించిన బాధ్యతల నిర్వహణ, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, భవిష్యత్తులో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాల కార్యాచరణ తదితర కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ్ కేంధ్యాల శ్యామ్, ఎమ్మెల్సీ జిల్లా ఇంచార్జ్, టీపీయూఎస్ (టి పి యు ఎస్) జిల్లా అధ్యక్షుడు కుర్మయ్య, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పార్టీ శ్రేణుల సమన్వయం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కీలకం: కొండ ప్రశాంత్ రెడ్డి

ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి ఓటరు నమోదు ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి, ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమష్టిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, గ్రామాలు, మండలాల వారీగా పార్టీ కమిటీల పనితీరును సమీక్షించుకోవాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎన్నికల సన్నాహాల్లో చురుకుగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.

క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ, మండల స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన వారిని గుర్తించడం, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన తదుపరి కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

కందూరు పెద్దవాగుకు కృష్ణా జలాలు విడుదల చేయాలి





-నీటి కోసం రైతుల పాదయాత్ర.. ప్రభుత్వంపై ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శలు

-నిజలపూర్ నుంచి కందూరు వరకు రైతుల పాదయాత్ర.. అడ్డాకుల మండలంలో ముగింపు

-36 చెక్‌డ్యామ్‌లు, ఘనపురం కెనాల్ పనులతో సాగునీటి వసతులు కల్పించామని మాజీ ఎమ్మెల్యే వెల్లడి

-పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆరోపణ

-కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులకు కృష్ణా జలాలు పారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 23 మహాప్రభ

అడ్డాకుల: కందూరు పెద్దవాగులో కృష్ణా జలాలు పారించి రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ రైతులు చేపట్టిన పాదయాత్ర అడ్డాకుల మండలం కందూరు వద్ద ముగిసింది. నిజలపూర్ నుంచి కందూరు వరకు సాగిన ఈ పాదయాత్రలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో కేసీఆర్ ఆశీర్వాదంతో కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులను జీవనదులుగా మార్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలో 36 చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో పాటు ఘనపురం కెనాల్ కోసం రూ.115 కోట్లు మంజూరు చేయించి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కరివెన కింద ఆయకట్టు ప్రతిపాదన ఉన్నప్పటికీ కేసీఆర్ మరోసారి నిధులు కేటాయించారని గుర్తుచేశారు.

కృష్ణా జలాల వినియోగంలో ప్రభుత్వం విఫలం

కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు. కృష్ణా జలాలు ఏపీకి తరలిపోతున్నాయని, సీఎం సొంత జిల్లాలోనే సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కృష్ణా నీరు ఏపీకి చేరితే అక్కడి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తుంగభద్ర జలాల్లోనూ నీటి పంపిణీ విషయంలో అన్యాయం జరుగుతోందని, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆర్డీఎస్ ఆయకట్టుకు నీరు అందడం లేదని ఆరోపించారు. సొంత జిల్లాకు అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి స్పందించడం లేదని విమర్శించారు.

చెక్‌డ్యామ్‌లు ఎండిపోవడంపై ఆందోళన

గతంలో దేవరకద్ర నియోజకవర్గంలో ఎనిమిదేళ్ల పాటు కృష్ణా జలాలు పారించామని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సరళాసాగర్ ప్రాజెక్టును సైతం కృష్ణా నీటితో నింపామని, వేలాది బోర్లు రీఛార్జ్ అయ్యాయని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో వాగుల్లో నీటి ప్రవాహాలు కనిపించేవని, ప్రస్తుతం వర్షాకాలంలోనే చెక్‌డ్యామ్‌లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఒడిసిపట్టి సాగునీటి అవసరాలకు వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.


రైతు సమస్యలు పరిష్కరించాలి

రైతులకు విద్యుత్ సరఫరా, పంటల కొనుగోలు, యూరియా పంపిణీ, రైతు భరోసా, బీమా, రుణమాఫీ వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, వాగుల్లో ఇసుక తవ్వకాల కారణంగా నీటి నిల్వలు తగ్గుతున్నాయని ఆరోపించారు. ఇసుక మాఫియాను అరికట్టే బాధ్యత ముఖ్యమంత్రి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కలెక్టర్, ఎస్పీకి తెలిసినా స్పందించడం లేదని విమర్శించారు. కందూరు పెద్దవాగు, ఊకచెట్టు వాగులకు కృష్ణా జలాలు అందించి రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాలని పాదయాత్రలో పాల్గొన్న రైతులు డిమాండ్ చేశారు.

అపరిశుభ్రతకు నిలయంగా ఫైల్ తండా.. పట్టించుకోని అధికారులు!

-చెత్తకుప్పలతో దుర్గంధం.. సీజనల్ వ్యాధులపై తండావాసుల ఆందోళన

-పారిశుధ్య పనులు చేపట్టకుంటే ఆందోళన తప్పదు: స్థానికుల హెచ్చరిక



సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 23 మహాప్రభ

సింగరేణి మండల పరిధిలోని ఫైల్ తండాలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండాలోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. చెత్తకుప్పల కారణంగా ఈగలు, దోమలు పెరిగిపోతున్నాయని, దీంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తండావాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాల్సిన పంచాయతీ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు విమర్శిస్తున్నారు. పరిశుభ్రతపై పలుమార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, డ్రైనేజీలను శుభ్రపరిచి, తండాలో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు స్పందించి ఫైల్ తండాలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా -23అక్టోబర్ (మహాప్రభ).
ఎల్‌నినో ప్రభావం వల్ల కలిగే వాతావరణ మార్పులు, వర్షపాతం లోటు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లా స్థాయిలో నిర్వహించే కమిటీ సమావేశంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సమగ్ర ప్రణికలు తయారు చేయాలన్నారు. జిల్లాలోని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా స్థానిక పరిస్థితులను అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. గ్రామస్థాయి నుంచి విద్యాసంస్థల వరకు అవగాహన కార్యక్రమాలు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలనీ, అలాగే పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. విద్యార్థుల ద్వారా ఈ సందేశాన్ని కుటుంబాలకు, సమాజంలోని ఇతర వర్గాలకు చేరవేయాలనీ, క్షేత్రస్థాయిలో ముందస్తు చర్యలకు ప్రాధాన్యత నీటి వనరుల సంరక్షణ, చెరువులు, కుంటల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంపు, వర్షపు నీటి సంరక్షణ, నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి. ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన చర్యలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలనీ ఆదేశించారు. జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థలు, విద్యాసంస్థలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నీటి సంరక్షణ , పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి జోజి, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి యాదయ్య,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు,వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,జిల్లా విద్యాధికారి రాజు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నీటిని తక్షణమే విడుదల చేయాలి

-నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తి



దేవరకొండ అక్టోబర్ 23(మహాప్రభ)
తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటిపోవడంతో ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు వెంటనే నీటిని విడుదల చేసి, పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా డిండి ప్రాజెక్టు పరిధిలో నీటి కొరత తీవ్రంగా ఉందని, దీంతో ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే పంటలపై వర్షాభావ ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఆలస్యం జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డిండి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించి పంట నష్టాన్ని నివారించేందుకు అత్యవసర ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకుని, డిండి ఆయకట్టు పరిధిలోని పంటలను కాపాడేందుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన క్యూ.ఆర్.టీ సిబ్బంది

-ఏడుపాయల ఆలయంలో అప్రమత్తంగా వ్యవహరించిన మెదక్ పోలీసులు.



మెదక్ జిల్లా -23అక్టోబర్ (మహాప్రభ).
ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి దర్శనానికి వచ్చి తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని మెదక్ జిల్లా పోలీసుల క్యూ.ఆర్.టీ సిబ్బంది సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాన్సువాడకు చెందిన మోహన్, సంధ్య దంపతులు శుక్రవారం ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో వారి నాలుగేళ్ల కుమారుడు మోక్షిత్ తప్పిపోయాడు.ఆలయ ప్రాంగణంలో బాలుడు ఒంటరిగా ఏడుస్తూ కనిపించడంతో అక్కడ విధుల్లో ఉన్న మెదక్ క్యూ.ఆర్.టీ సిబ్బంది వెంటనే స్పందించి బాలుడిని చేరదీశారు. అనంతరం బాలుడి వివరాలను తెలుసుకుని తల్లిదండ్రులను గుర్తించి, వారి చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకున్నారు. తమ కుమారుడు సురక్షితంగా తిరిగి దొరకడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.రద్దీ ప్రదేశాల్లో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టవద్దని సూచించారు. విధి నిర్వహణలో సమయస్ఫూర్తితో స్పందించి బాలుడికి భద్రత కల్పించిన క్యూ.ఆర్.టీ సిబ్బందిని అభినందించారు.

రామాయంపేట మున్సిపాలిటీలో ఎల్‌నినో ఎఫెక్ట్ పై ముందస్తు చర్యలు

-వాతావరణ మార్పులు, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక ప్రణాళిక



రామాయంపేట, అక్టోబర్ 23 మహాప్రభ
ఎల్‌నినో ప్రభావంతో రాబోయే నెలల్లో వాతావరణ మార్పులు, వర్షాభావం, నీటి కొరత వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనేందుకు మున్సిపల్ స్థాయిలోనే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో పలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.
రామాయంపేటలో చేపట్టాల్సిన చర్యలు:
1. నీటి సంరక్షణ: మున్సిపాలిటీలోని వాటర్ ట్యాంకులు, బోర్ల నిర్వహణ, వర్షపు నీటి నిల్వ (Rain Water Harvesting) పనులను వేగవంతం చేయాలి.
2. భూగర్భ జలాల పెంపు: ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు, కుంటలలో నీటి నిల్వ పెంచే చర్యలు.
3. ప్రజలకు అవగాహన:వార్డుల వారీగా నీటి వృధాను అరికట్టడం, తాగునీటి పొదుపుపై ప్రచారం.
ఈ ప్రణాళికను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రామాయంపేట మున్సిపల్ కమిషనర్ కూడా త్వరలో వార్డు స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు సమాచారం.

మాజీ ఎంపీటీసీ కైలాష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఢిల్లీ రమేష్



దేవరకొండ అక్టోబర్ 23(మహాప్రభ)
దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ కైలాష్ మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఢిల్లీ రమేష్ అన్నారు. కైలాష్ మృతి విషయం తెలుసుకున్న ఢిల్లీ రమేష్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున, మాధవరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఎల్ నో ప్రభావం అవగాహన సదస్సు.



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 23 (మహాప్రభ)
దేవరకొండలో కలెక్టర్ వికసిత్ భారత్ జి రామ్ జి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో భాగంగా ఎల్ ని నో ప్రభావం నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గం లో శ్రీ సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జిల్లాఅధికారులతో మండల అధికారులతో డివిజన్ అధికారులతో గౌరవ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం మీటింగ్ నిర్వహించారు ఎల్ ని నో వల్ల వర్షపాతం అట్టడుగునా ఇంకిపోవడం వలన ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేసే విధంగా కార్యక్రమం చేపట్టాలని జి రామ్ జి ద్వారా ప్రతి ఇంటికిఇంకుడు గుంతలు నిర్మించాలని మరియు పబ్లిక్ ప్లేస్ లలో వృధాగా పోతున్న వర్షపు నీటిని కానీ ట్యాబ్ ల వలన నీటినినిలుపుదలచేయాలని అందుకు ఇంకుడు గుంతలు తీయించుకోవాలనిమరియు ప్రతిగ్రామపంచాయతీకిగ్రామపంచాయతీ బిల్డింగులు వివో బిల్డింగ్ రేషన్ షాపులు డీలర్ షిప్లు మరియు ఒక కిలోమీటర్ నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త గ్రామపంచాయతీలకు అక్కడికి వచ్చి పించను ఇవ్వాలని గ్రామస్తులు వికలాంగులు వృద్ధులు చాలా ఇబ్బందులకు గురవుతున్నది అని నలగొండ జిల్లాలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీలలో ఇబ్బందులు ఉన్నవి అని సర్పంచ్ ల ఫోరం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడి జిల్లా అధికారులుదృష్టికిమరియు కలెక్టర్ మర్యాదపూర్వకంగా మాట్లాడారు.

నానక్‌రామ్‌గూడ చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలి: రవికుమార్ యాదవ్





శేరిలింగంపల్లి, అక్టోబర్(23) మహా ప్రభ
గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రామ్‌గూడలో రోడ్డు విస్తరణ కారణంగా జీవనోపాధి కోల్పోతున్న చిరు వ్యాపారులకు తక్షణమే ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అధికారులను కోరారు.స్థానిక చిరు వ్యాపారులతో కలిసి అసిస్టెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసీదను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు విస్తరణకు వ్యతిరేకం కాదని, అయితే పేద కుటుంబాల ఉపాధి కాపాడాలని, ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని సూచించారు. అధికారి సానుకూలంగా స్పందించి, బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షుడు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, శేఖర్, బన్సీ లాల్ సింగ్, సోహన్ లాల్, మునావర్, కవిత భాయ్, మోహన్ లాల్, సంపత్, రాజ్ కుమార్, రమేష్, నరసింహ, శ్రీను, రాజు, యాదయ్య, శ్రీశైలం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, నానక్‌రామ్‌గూడ వాసులు, బాధిత చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం



మంథని, అక్టోబర్ 23 (మహాప్రభ)
మంథని పట్టణంలోని గోదావరి తీరానికి వెళ్లే దారిలో పక్కకు ఉన్నటువంటి స్తంభాలను విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వదిలేశారు. రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను, రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం రాబోయే పుష్కరాలకు సంబంధించి అధికారులు పనిచేస్తూ ఉంటే విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం మాత్రం ఏ విధంగా ఉందో రోడ్డు నిర్మాణం పనులు చూస్తే స్పష్టంగా కనబడుతుంది. విద్యుత్ అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి అడ్డుగా ఉన్నటువంటి స్తంభాలను తొలగించి నాణ్యత ప్రమాణాలు, నిబంధనలు, ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని భద్రత నియమాలను పాటిస్తూ పుష్కర అభివృద్ధికి చేసే పనులకు విద్యుత్తు అధికారులు సహకరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

కంబాలపల్లిలో భూ సమస్యలపై వచ్చిన జిల్లా కలెక్టర్.



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 23 (మహాప్రభ)
చందంపేట మండలం లో కంబాలపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఐఏ ఎస్ చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్, కంబాలపల్లి లో భూ సమస్యలపై వచ్చిన జిల్లా కలెక్టర్ శుక్రవారం కంబాలపల్లి గ్రామంలోని రైతులతో ముఖాముఖి మాట్లాడారు వచ్చేవారం లోపు ఎంజాయ్ మెంట్ సర్వేజరిగిన,50సర్వేనెంబర్ ,37 డి ఫామ్ సర్వేనెంబర్ లిస్టు గ్రామపంచాయతీ లో ప్రచురిస్తామని హామీ ఇచ్చారుఈకార్యక్రమంలో,దేవరకొండ సబ్ కలెక్టర్ చందంపేటఎమ్మార్వోమరియుఅధికారులు ,కంబాలపల్లి ఉపసర్పంచ్ చిమట ముత్తయ్య గువ్వలగుట్ట సర్పంచ్ హనుమాననాయక్ పాత కంబాలపల్లి సర్పంచ్ జై రామ్ నాయక్ ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

పోలీసు అమరవీరుల త్యాగాలపై వ్యాసరచన పోటీలు

-సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పోలీసుల కార్యక్రమం



ఎల్లారెడ్డి, అక్టోబర్ 23, (మహాప్రభ):
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి పోలీస్ సర్కిల్ పరిధిలోని సిబ్బందికి శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పోటీల్లో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలు, విధి నిర్వహణలో వారి సేవలపై వ్యాసాలు రాశారు. దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకోవడంతో పాటు వారి స్ఫూర్తిని పోలీస్ సిబ్బందిలో పెంపొందించడం, విధి నిర్వహణలో అంకితభావాన్ని చాటేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

మాల్తుమ్మెదలో శబరిమాత 37వ వార్షికోత్సవం

-ఉత్సవాల్లో పాల్గొన్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి..
--భక్తులకు అన్నప్రసాద వితరణ



ఎల్లారెడ్డి, అక్టోబర్ 23, (మహాప్రభ)
నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామంలో పరమహంస సచ్చిదానంద శ్రీ శబరిమాత 37వ వార్షికోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శబరిమాత అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి, అనంతరం పాదుకా పూజ మహోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె సాయిలు, రాకేష్, వెంకటరెడ్డి, దుర్గయ్య, సంగమేశ్వర్, చెన్నంగారి శ్రీనివాస్‌రెడ్డి, పరంధాములు, జైపాల్‌రెడ్డి, సంతోష్ పాటిల్, హఫీస్ పటేల్, ధనవత్ రాజు, నీల రవి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుని సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ

రామన్నపేట అక్టోబర్ 23,(మహాప్రభ)



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట రిజిస్ట్రేషన్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా తెలుసూరి మల్లేష్ ఎన్నిక సందర్భంగా రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బత్తుల ఉమా రమేష్ యాదవ్ తన మిత్ర బృందంతో కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పబ్బు ధనుంజయ గౌడ్, గోగు మధు యాదవ్, గోగు సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బగళాముఖి శక్తిపీఠంలో ఈ నెల 25న మహాయజ్ఞం!

అక్టోబర్ 25 ఆదివారం ఉదయం 8 గంటలకు 108 కుండాలతో మహామంత్ర హవనం!!



శివ్వంపేట అక్టోబర్ 23.(మహా ప్రభ)
శివంపేట మండల కేంద్రంలోని శివంపేట గ్రామంలో వెలసిన శ్రీ భగళాముఖి శక్తిపీఠంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు 108 కుండాలతో అష్టోత్తరశత శ్రీ భగళాముఖి మహామంత్ర హవనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు, అమ్మవారి సన్నిధిలో నిర్వహించనున్న ఈ మహాయజ్ఞం ఆధ్యాత్మికంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకోనుండగా శివంపేట గ్రామంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, మెదక్ జిల్లా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు, శ్రీ భగళాముఖి అమ్మవారు దశమహావిద్యల్లో ఒకరుగా పూజలందుకుంటారని, అమ్మవారి ఆరాధనకు సనాతన ధర్మంలో విశిష్టమైన స్థానం ఉందని భక్తులు విశ్వసిస్తుండగా అమ్మవారి అనుగ్రహం కోసం నిర్వహించే ఈ 108 కుండాల మహామంత్ర హవనంలో పాల్గొనడం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనుందని నిర్వాహకులు తెలిపారు, యజ్ఞంలో భాగంగా ప్రత్యేక పూజలు, వేదమంత్ర పఠనాలు, మహామంత్ర జపాలు, హవన కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు, యజ్ఞయాగాదులు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ప్రాచీన కాలం నుంచి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని, సామూహికంగా నిర్వహించే ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యానికి దోహదపడతాయని భక్తులు పేర్కొంటున్నారు, శ్రీ భగళాముఖి అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనోధైర్యం, ఆత్మవిశ్వాసం, ఆధ్యాత్మికన ప్రశాంతత లభిస్తాయని భక్తులు విశ్వసిస్తుండగా కుటుంబ శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమాజంలో శాంతి సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ భక్తులు ఈ మహాయజ్ఞంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు, శివంపేట గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న శ్రీ భగళాముఖి శక్తిపీఠంలో నిర్వహించనున్న ఈ విశేష హవనం భక్తులకు అమ్మవారి ఆరాధనలో భాగస్వాములయ్యే అవకాశాన్ని కల్పించనుందని తెలిపారు, మహాయజ్ఞంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పేర్ల నమోదు ప్రక్రియ అక్టోబర్ 24వ తేదీ శనివారం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు, ముందుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించనున్నందున ఆసక్తి గల భక్తులు నిర్ణీత గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు, అక్టోబర్ 25వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ



మహామంత్ర హవనానికి భక్తులు సమయానికి చేరుకొని కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు, శివంపేట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, మెదక్ జిల్లా పరిసర ప్రాంతాల భక్తులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములై మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని శ్రీ భగళాముఖి శక్తిపీఠం నిర్వాహకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, పబ్బ మహేష్ గుప్తా, పత్రాల శ్రీనివాస్ గౌడ్, మరియు స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, తదితరులు శ్రీ బగలాముఖి మంత్రాణుష్ఠాన మహా యజ్ఞము కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

నేడే దేవరకొండలో రక్తదానం ప్రాణదానం

-పోలీస్ అమరవీరుల 67వ సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు



దేవరకొండ అక్టోబర్ 23 (మహాప్రభ
దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో, వివిధ అసోసియన్స్, ట్రస్టులు, క్లబ్బులు, విద్యార్థి సంఘాలు, యువత కలసి నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం. స్థలం గవర్నమెంట్ హాస్పిటల్ దేవరకొండ నందు శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం. ముఖ్యంగా యువత ముందుండాలి. మీ రక్తం ఒకరి ప్రాణాన్ని కాపాడగలదు. రక్తదానం మానవత్వం యొక్క నిజమైన చర్య. మీ శరీరంలో ఐదు లీటర్ల రక్తం ఉంటుంది అందులో 350 ఎం.ఎల్.ఇస్తే ముగ్గురు ప్రాణాలు నిలబెట్టిన వారవుతారు. మనం రక్తదానం చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది, రక్తం చిక్కదనం తగ్గి గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది, అలాగే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. రక్తదానం చేసిన 48 గంటల్లోనే కొత్త రక్త కణాలు తయారు చేయడం ప్రారంభిస్తుంది. దీనివల్ల శరీరం తాజాగా మారుతుంది ఇతరులకు సాయం చేయడం వల్ల కలిగే సంతోషం మానసిక ఉల్లాసం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. హీరో అవ్వడానికి సినిమాలలోనే నటించనవసరం లేదు, గర్భిణీ స్త్రీలు, అవయవ మార్పిడికి, ప్రమాదం మరియు గాయాల బాధితులకు ,సంక్లిష్ట శాస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న వారికి ఎంతో అవసరం. కాబట్టి నిజజీవితంలోనూ రక్తదానం చేసి హీరోలు కావచ్చు ,మీ యొక్క ఒక్క చుక్క రక్తం మరొకరి ప్రాణదాతగా మారుతుంది. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి. మీరు దానం చేసే రక్తం ఎవరికో జీవితంలో మరొక అవకాశాన్ని ఇస్తుంది. ఇంకెందుకు ఆలస్యం వెళ్దాం పదండి రక్తదానం చేద్దాం ఎన్నో ప్రాణాలు కాపాడుకుందాం

ఒకప్పుడు రక్తదాత ఎప్పటికీ ప్రాణదాత

ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తూ అధ్యక్షుడు ఎన్.వి. టి. సబ్ డివిజన్ సబ్ డివిజన్ పోలీస్ శాఖ , దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, లైన్స్ క్లబ్ దేవరకొండ, ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ అసోసియేషన్,వాసవి క్లబ్,వనిత క్లబ్,హెల్పింగ్ హ్యాండ్స్, విద్యార్థి సంఘాలు యువత దేవరకొండ నియోజకవర్గం ప్రజల అందరూ పాల్గొనగలరు.


ముదిరాజులను బీసీ-ఏలో చేరిస్తే సహించం


-బీసీ-ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గడప శ్రీహరి హెచ్చరిక




హైదరాబాద్, అక్టోబర్ 23, (మహాప్రభ)
బీసీ-డీ జాబితాలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ గ్రూపులో చేర్చే ప్రభుత్వ ప్రయత్నాన్ని తెలంగాణ బీసీ-ఏ కులాల పరిరక్షణ సమితి తీవ్రంగా ఖండించింది.
ముదిరాజులను బీసీ-ఏలో చేరిస్తే, ప్రస్తుత బీసీ-ఏ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ.భాగయ్య, అధ్యక్షుడు గడప శ్రీహరి డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ-ఏలోని 57 కులాలు ఇప్పటికే తీవ్ర వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముదిరాజులను ఈ గ్రూపులో చేరిస్తే తమ పిల్లల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లేదా బీసీ-ఈలో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని, హైదరాబాద్‌లో 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శి టి.నారాయణ, ప్రచార కార్యదర్శి కంటే రామచందర్, అంబటి సుధాకర్, డాక్టర్ మురళీమోహన్, న్యాయవాది శాంతప్ప, శివరత్నం, భగవాన్, రామస్వామి, మల్లేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మంజీరా లోమునిగి ఇరువురు మృతి.







పాపన్నపేట అక్టోబర్23(మహా ప్రభ)
మంజీరా నదిలో స్నానం ఆచరుంచడానికి వెళ్ళి ఇరువురు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని పాడ్చెన్ పల్లి మంజీరా చెక్ డ్యాం వద్ద చోటుచేసుకుంది. కుటింబికులు పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కంబాల స్వప్న వద్దకు చికోడ్ గ్రామానికి చెందిన మంజల (30)గురువారం నిద్ర చేసేందుకు తన అక్క స్వప్న వద్దకు రాగ శుక్రవారం కుటుంబీకులు అందరు కలిసి అక్క వ్యవసాయక్షేత్రం వద్ద కు వెళ్ళి మంజీరా చెక్ డ్యాం వద్దకు చేరుకొని స్నానం ఆచరిస్తుండగా ప్రమాద వశాత్తు స్వప్న ఇరువురు పిల్లలు కంబాల స్ఫూర్తి (14)మంజుల ముగ్గురు పిల్లలు నీటిలో మునిగి పోతుండడంతో ఈ విషయం గమనించిన కుటింబీకులు వెంటనే పిల్లను కాపాడడానికి చీరల సహాయం తో ముగ్గురు పిల్లలను కాపాడగా మంజుల, స్ఫూర్తి నీటిలో మునిగి పోయారు దింతో కుటింబికులు గ్రామస్థుల సహాయం తో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికి తీసి వెంటనే పాపన్నపేట పోలీసులకు పిర్యాదు చేయడం తో పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని తెలిపారు.

పేద మహిళల ఆర్థిక స్వావలంబనకు జీహెచ్ఎంసీ చేయూత


హైదరాబాద్, అక్టోబర్ 23, (మహాప్రభ)

బస్తీలు, మురికివాడల్లోని పేద మహిళల ఆర్థిక అభివృద్ధికి జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం కృషి చేస్తోందని కవాడిగూడ సర్కిల్ ప్రాజెక్టు అధికారిణి ఎ.శ్రీలత తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఏడు డివిజన్లలో 1,328 మహిళా పొదుపు జ్యోతి సంఘాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా రూ.10 కోట్ల వరకు తక్కువ వడ్డీకి రుణాలు అందించినట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు వ్యాపారాల విస్తరణకు రూ.50 వేల వరకు బ్యాంకు రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. బ్యాంకు రుణాలతో అనుసంధానమైన సంఘాల సభ్యులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షల వరకు బీమా అందుతుందని చెప్పారు. మరణించిన సభ్యుల మిగిలిన రుణాన్ని రద్దు చేసే సౌకర్యం కూడా ఉందన్నారు. పేద మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీలత సూచించారు.

బిజినెస్

భారీగా తగ్గిన బంగారం ధరలు

-హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి ధరల పతనం
-24 క్యారెట్ల 10 గ్రాములపై రూ.1,900 తగ్గుదల
-రూ.1,42,480కు చేరిన స్వచ్ఛమైన బంగారం ధర
-22 క్యారెట్ల బంగారంపై రూ.1,750 తగ్గింపు
-రూ.1,30,600 వద్ద కొనసాగుతున్న ఆభరణాల బంగారం
-కిలో వెండి ధరలో మార్పులేదు
-రూ.2,25,000 వద్ద స్థిరంగా వెండి ధర
-బంగారం, వెండి ధరలకు అదనంగా 3 శాతం జీఎస్టీ



హైదరాబాద్

బులియన్ మార్కెట్‌లో శుక్రవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,900 తగ్గి రూ.1,42,480కు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,750 తగ్గి రూ.1,30,600 వద్ద కొనసాగుతోంది. పసిడి ధరలు తగ్గడంతో కొనుగోలుదారులకు కొంత ఊరట లభించింది. మరోవైపు వెండి ధరలో ఎలాంటి మార్పు లేదు. కిలో వెండి ధర రూ.2,25,000 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. బంగారం, వెండి కొనుగోళ్లపై ప్రకటించిన ధరలకు అదనంగా 3 శాతం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) చెల్లించాల్సి ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలను బట్టి ధరల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

తొమ్మిది నెలల్లో కిలో వెండిపై రూ.2 లక్షల పతనం

-హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో భారీగా తగ్గిన వెండి ధర
-జనవరి 29న కిలో వెండి గరిష్ఠ ధర రూ.4.25 లక్షలు
-ప్రస్తుతం రూ.2.25 లక్షలకు పడిపోయిన కిలో వెండి
-తొమ్మిది నెలల్లోనే రూ.2 లక్షల మేర తగ్గుదల
-ధరల పతనంతో కొనుగోలుదారుల్లో ఆసక్తి
-వెండి కొనుగోళ్లకు అనుకూల సమయమా?
-ధరలు మరింత తగ్గే అవకాశాలపై చర్చ
-విడతలవారీగా కొనుగోలు చేయాలని నిపుణుల సూచన



హైదరాబాద్:

బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి. ఈ ఏడాది జనవరి 29న కిలో వెండి ధర గరిష్ఠంగా రూ.4,25,000 ఉండగా, ప్రస్తుతం రూ.2,25,000కు పడిపోయింది. దాదాపు తొమ్మిది నెలల వ్యవధిలోనే కిలో వెండిపై రూ.2 లక్షల మేర తగ్గుదల నమోదైంది. వెండి ధరల్లో ఈ భారీ పతనం కొనుగోలుదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. గతంలో అధిక ధరల కారణంగా కొనుగోళ్లకు వెనుకాడినవారు ఇప్పుడు మార్కెట్ పరిస్థితులను పరిశీలిస్తున్నారు. అయితే, ధరలు మరింత తగ్గుతాయా లేదా అన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొంది.ధరల కదలికలను గమనిస్తూ ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేయకుండా, విడతలవారీగా కొనుగోలు చేయడం మంచిదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. వెండిలో పెట్టుబడి పెట్టాలనుకునేవారు ప్రస్తుత ధరలతో పాటు మార్కెట్ ఒడిదొడుకులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు.

నష్టాల్లోనే స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 125 పాయింట్లు డౌన్

-వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిసిన సూచీలు
-సెన్సెక్స్ 125.56 పాయింట్లు పతనం
-నిఫ్టీ 87.65 పాయింట్లు నష్టపోయిన వైనం
-మార్కెట్‌పై ఒత్తిడి పెంచిన క్రూడాయిల్ ధరలు
-డాలర్‌తో పోలిస్తే 94.94కు పడిపోయిన రూపాయి
-ఎటర్నల్ షేర్లలో 3.97 శాతం లాభం
-టాటా స్టీల్, అదానీ పోర్ట్స్ షేర్లకు నష్టాలు
-ఒడిదుడుకుల మధ్య స్వల్ప నష్టాలతో ముగిసిన ట్రేడింగ్



భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 125.56 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 87.65 పాయింట్లు కోల్పోయాయి. దీంతో వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు నష్టాలను నమోదు చేశాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన మార్కెట్లు మధ్యలో కొంత కోలుకున్నప్పటికీ, చివరకు నష్టాల నుంచి పూర్తిగా బయటపడలేకపోయాయి. సెన్సెక్స్ ఉదయం 73,665.64 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ సమయంలో 73,766.51 పాయింట్ల గరిష్ఠ స్థాయిని, 72,452.37 పాయింట్ల కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 125.56 పాయింట్లు (0.17 శాతం) నష్టపోయి 73,123.83 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 87.65 పాయింట్లు (0.39 శాతం) తగ్గి 22,600 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. బ్రెంట్ క్రూడాయిల్ ధర 0.99 శాతం పెరిగి బ్యారెల్‌కు 114.29 డాలర్లకు చేరింది. మరోవైపు అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.94 వద్ద కొనసాగింది. ఈ పరిణామాలు మార్కెట్‌పై ఒత్తిడిని పెంచాయి. సెన్సెక్స్‌లో ఎటర్నల్ షేర్లు 3.97 శాతం లాభపడ్డాయి. లార్సెన్ అండ్ టూబ్రో 1.25 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.19 శాతం, టీసీఎస్ 1 శాతం, అల్ట్రాటెక్ సిమెంట్ 0.83 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు టాటా స్టీల్ 3.21 శాతం, అదానీ పోర్ట్స్ 3.03 శాతం, బ్రెంట్ 2.13 శాతం, టెక్ మహీంద్రా 1.95 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 1.88 శాతం, ఇండిగో 1.78 శాతం చొప్పున నష్టపోయాయి. ప్రధాన షేర్లలో కొనుగోళ్లు, అమ్మకాల మధ్య సూచీలు చివరకు నష్టాలతోనే ముగిశాయి.

స్పోర్ట్స్

2028లో ఒలింపిక్స్ క్రికెట్ అర్హత పోటీలు

- జనవరి--ఫిబ్రవరిలో అర్హత మ్యాచ్‌ల నిర్వహణ
- లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ కోసం ప్రత్యేక పోటీలు
- పురుషుల విభాగంలో ఎనిమిది జట్ల మధ్య పోరు
- మహిళల విభాగంలోనూ ఎనిమిది జట్లకు అవకాశం
- అర్హత సాధించిన జట్లకే ఒలింపిక్స్‌లో చోటు
- మ్యాచ్‌ల షెడ్యూల్‌పై వెల్లడికావాల్సిన పూర్తి వివరాలు
- ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనంపై అభిమానుల్లో ఆసక్తి
- పురుషులు, మహిళలకు వేర్వేరుగా అర్హత పోటీలు



లాస్ ఏంజెలెస్:

ప్రపంచ క్రీడా అభిమానులను ఆకట్టుకునే 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించి అర్హత మ్యాచ్‌లపై ఆసక్తి నెలకొంది. ఒలింపిక్స్‌లో పాల్గొనే జట్లను ఎంపిక చేసేందుకు 2028 జనవరి--ఫిబ్రవరిలో అర్హత పోటీలు నిర్వహించనున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో వేర్వేరుగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పోటీల్లో సత్తా చాటిన జట్లు ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్‌లో క్రికెట్ ఆడే అవకాశాన్ని దక్కించుకోనున్నాయి.

రెండు విభాగాల్లోనూ ఎనిమిది జట్లు

పురుషుల విభాగంలో ఎనిమిది జట్లు, మహిళల విభాగంలో మరో ఎనిమిది జట్లు అర్హత పోటీల్లో పాల్గొననున్నాయి. ఈ పోటీల ద్వారా ఒలింపిక్స్ క్రికెట్ విభాగానికి అర్హత సాధించే జట్లను నిర్ణయించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను నిరూపించుకోవాలనుకునే జట్లకు ఈ పోటీలు కీలకంగా మారనున్నాయి. అర్హత సాధించేందుకు ఆయా జట్లు తమ అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించాల్సి ఉంటుంది.

ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం

లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చోటు దక్కించుకోవడంతో ఈ క్రీడపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా క్రికెట్‌కు విస్తృత ఆదరణ ఉన్న దేశాల అభిమానులు ఒలింపిక్స్‌లో తమ జట్లు ఆడటాన్ని చూడాలని ఎదురుచూస్తున్నారు. అర్హత పోటీల్లో పాల్గొనే జట్ల ప్రదర్శన, ఒలింపిక్స్‌కు ఎంపికయ్యే దేశాలపై ఉత్కంఠ నెలకొనే అవకాశం ఉంది.

షెడ్యూల్‌పై మరింత సమాచారం రావాల్సి ఉంది

అర్హత పోటీలను 2028 జనవరి--ఫిబ్రవరిలో నిర్వహించనున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ, మ్యాచ్‌లు జరిగే వేదికలు, పాల్గొనే జట్ల వివరాలు, పోటీల విధానం, పూర్తి షెడ్యూల్‌పై మరింత స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక వివరాలు వెల్లడైన తర్వాత అర్హత సాధించే జట్ల ఎంపిక ప్రక్రియపై పూర్తి అవగాహన వచ్చే అవకాశం ఉంది.

భారత జట్లపైనా అభిమానుల దృష్టి

క్రికెట్‌కు భారత్‌లో ఉన్న ఆదరణ నేపథ్యంలో, ఒలింపిక్స్ అర్హత పోటీల్లో భారత పురుషులు, మహిళల జట్ల ప్రదర్శనపై అభిమానుల్లో ఆసక్తి నెలకొనే అవకాశం ఉంది. అయితే అర్హత పోటీల్లో ఏ జట్లు పాల్గొంటాయి, ఒలింపిక్స్‌కు ఎన్ని జట్లు ఎంపికవుతాయి అనే అంశాలపై అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది. మొత్తంగా 2028 ఒలింపిక్స్ క్రికెట్ పోటీలకు ముందు జరగనున్న అర్హత మ్యాచ్‌లు కీలకంగా మారనున్నాయి.

జావెలిన్ త్రోలో ప్రపంచ రికార్డులు బద్దలు కొట్టిన హనే

-ఆసియా పారా గేమ్స్‌లో భారత అథ్లెట్ సరికొత్త ఘనత
-పురుషుల జావెలిన్ ఎఫ్37-38 విభాగంలో స్వర్ణం
-60.49 మీటర్ల దూరం విసిరి ప్రపంచ రికార్డు
-ఐదో ప్రయత్నంలోనూ రికార్డు స్థాయి ప్రదర్శన
-చివరి ప్రయత్నంలో తన రికార్డునే అధిగమించిన హనే
-వరుస త్రోలతో పోటీలో ఆధిపత్యం
-అద్భుత ప్రదర్శనతో భారత్‌కు మరో పసిడి పతకం
-పారా గేమ్స్‌లో వంద దాటిన భారత పతకాల సంఖ్య



నగోయా:

ఆసియా పారా గేమ్స్‌లో భారత అథ్లెట్ హనే జావెలిన్ త్రోలో సంచలనం సృష్టించాడు. పురుషుల ఎఫ్37-38 విభాగంలో రెండు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టి స్వర్ణ పతకాన్ని సాధించాడు. తన అద్భుత ప్రదర్శనతో భారత కీర్తిని మరోసారి చాటాడు. పోటీలో హనే తొలుత ఐదో ప్రయత్నంలో జావెలిన్‌ను 59.72 మీటర్ల దూరం విసిరి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆ తర్వాత చివరి ప్రయత్నంలో మరింత మెరుగైన ప్రదర్శన చేశాడు. జావెలిన్‌ను 60.49 మీటర్ల దూరం విసిరి తన రికార్డును తానే అధిగమించాడు. ఒకే పోటీలో రెండుసార్లు ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం హనే ప్రదర్శనలో ప్రత్యేకతగా నిలిచింది. చివరి ప్రయత్నంలో నమోదు చేసిన 60.49 మీటర్ల దూరమే అతడికి స్వర్ణ పతకాన్ని అందించింది. మరోవైపు ఆసియా పారా గేమ్స్‌లో భారత అథ్లెట్ల పతకాల వేట కొనసాగుతోంది. ఈ పోటీల్లో భారత్ సాధించిన మొత్తం పతకాల సంఖ్య వంద దాటింది. హనే స్వర్ణంతో భారత ఖాతాలో మరో పతకం చేరింది.

ఇషాన్ కిషన్‌కు గాయం.. రెండో టీ20కి దూరం

-న్యూజిలాండ్‌తో తొలి టీ20లో గాయపడిన భారత బ్యాటర్
-కుడి తొడ కండరంలో స్వల్ప నొప్పి
-గాయంపై తాజా సమాచారం వెల్లడించిన బీసీసీఐ
-వైద్య బృందం పర్యవేక్షణలో ఇషాన్ కిషన్
-రెండో మ్యాచ్‌కు అందుబాటులో ఉండని వికెట్ కీపర్ బ్యాటర్
-ఇషాన్ స్థానంలో వైభవ్ సూర్యవంశీకి అవకాశం?
-తొలి టీ20లో మారిన భారత బ్యాటింగ్ క్రమం
-వెస్టిండీస్ సిరీస్‌లో బెంచ్‌కే పరిమితమైన యువ ఆటగాడు



క్రైస్ట్‌చర్చ్:

భారత క్రికెట్ జట్టుకు గాయం రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కుడి తొడ కండరంలో స్వల్ప నొప్పితో బాధపడుతున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగే రెండో టీ20 మ్యాచ్‌కు అతడిని దూరంగా ఉంచారు. తొలి టీ20 సందర్భంగా ఇషాన్ గాయపడినట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వెల్లడించింది. ఇషాన్ కిషన్ గాయంపై బీసీసీఐ తాజా సమాచారం అందించింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం పర్యవేక్షిస్తోంది. గాయం తీవ్రత, కోలుకునేందుకు పట్టే సమయంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. తొలి టీ20లో ఇషాన్ గాయపడటంతో భారత బ్యాటింగ్ క్రమంలోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. తొలి వికెట్ పడిన తర్వాత తిలక్ వర్మ, శ్రేయాస్ అయ్యర్ ముందుగా బ్యాటింగ్‌కు వచ్చారు. రెండో టీ20కి ఇషాన్ అందుబాటులో లేకపోవడంతో జట్టు కూర్పులో మార్పు జరిగే అవకాశం ఉంది. ఇషాన్ స్థానంలో యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి అవకాశం దక్కవచ్చనే చర్చ జరుగుతోంది. అయితే అతడిని తుది జట్టులోకి తీసుకునే విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీకి ఆడే అవకాశం రాకపోవడంతో బెంచ్‌కే పరిమితమయ్యాడు. రెండో టీ20లో అతడికి అవకాశం దక్కుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

‘ఇడుపు కాయితం’ నుంచి సెకండ్


సింగిల్ ‘గడప’ పాట విడుదల

టాలీవుడ్ కథానాయకుడు ప్రియదర్శి హీరోగా, తెలంగాణ జానపద గాయని నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం ‘ఇడుపు కాయితం’. ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ -- బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై ఈ సినిమా తెరకెక్కుతోంది. వంశీరెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన మొదటి సాంగ్ ‘శ్రీలత.. ఈ శ్రీనివాసుడే నీ జత..’ పాట ప్రస్తుతం వైరలవుతుండగా తాజాగా సెకండ్ సింగిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ గడప పాటను విడుదల చేయగా.. పెళ్లైన అనంతరం కొత్త కోడలు ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఈ పాట సాగుతుంది. ఈ పాటకు అభినయ శ్రీనివాస్ సాహిత్యం అందించగా.. తేజు విజయ పాడారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.



సూర్య ‘సీన్’ చిత్రంలో విలన్‌గా నస్లేన్.. గ్లింప్స్ విడుదల!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం ‘సీన్’. కరుప్పు, విశ్వానాథన్ అండ్ సన్స్ వంటి వైవిధ్యమైన చిత్రాలతో దూసుకెళ్తున్న సూర్య ఈ చిత్రంతో మరోసారి బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమాతో మలయాళ టాలెంటెడ్ నటుడు నస్లేన్ తమిళ చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్‌గా అడుగుపెడుతున్నారు. ఇక బ్లాక్‌బస్టర్ మూవీ ‘అవేశం’ ఫేమ్ జీతు మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయితాజాగా ఈ సినిమాకు సంబంధించి చిత్ర యూనిట్ విడుదల చేసిన అప్‌డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో నస్లేన్ ‘ఈశ్వరన్’ అనే విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ చిత్రంలో హీరో సూర్య ఒక శక్తివంతమైన పోలీస్ అధికారిగా డి.ఎస్.పి. ఇన్బరాజ్ పాండియన్ పాత్రలో కనిపించనున్నారు. సూర్య సరసన నజ్రియా ఫహద్ నటిస్తుండగా, మలయాళ సంగీత సంచలనం సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తున్నారు. సూర్య జ్యోతికల నూతన ప్రొడక్షన్ హౌస్ ‘జగరం స్టూడియోస్’ మరియు ‘2ఆ ఎంటర్‌టైన్‌మెంట్’ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాను ప్రపంచవ్యాప్తంగా దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న థియేటర్లలో అట్టహాసంగా విడుదల చేయనున్నారు. నస్లేన్ విలన్ ఎంట్రీ, సూర్య పోలీస్ గెటప్ కలిసి ఈ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి.



రూ.5000 కోట్ల వసూళ్లు సాధిస్తేనే సేఫ్..

భయపెడుతున్న ‘రామాయణ’ బ్రేక్ ఈవెన్ టార్గెట్!

భారతీయ చలనచిత్ర చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న నితీశ్ తివారీ చిత్రం ‘రామాయణ’ బాక్సాఫీస్ వద్ద భారీ సవాల్‌ను ఎదుర్కొనబోతుంది. ఈ సినిమాకు ఏకంగా రూ. 2,000 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించగా. సినిమా ఆర్థికంగా సక్సెస్ కావాలంటే ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 5,000 కోట్లు రాబట్టాల్సి ఉంటుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీపావళి కానుకగా నవంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్, ఓపెనింగ్స్, బాక్సాఫీస్ లెక్కలపై ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ పలు కీలక విషయాలు వెల్లడించారు.ఈ సినిమాకు ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించే అవకాశం ఉందని, అయితే రూ. 2,000 కోట్ల భారీ బడ్జెట్‌ను రికవరీ చేయడం మాత్రం అంత ఆశామాషీ కాదని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా తొలి రోజు అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలోనే రూ. 75 నుంచి రూ. 100 కోట్లు, ప్రపంచవ్యాప్తంగా రూ. 150 నుంచి రూ. 200 కోట్ల ప్రీ-సేల్స్ సాధిస్తేనే సినిమాకు బలమైన పునాది ఏర్పడుతుందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నారు. ముఖ్యంగా బాలీవుడ్ మార్కెట్‌తో పాటు సౌత్ ఇండియన్ మార్కెట్ల నుంచి కనీసం 35 నుంచి 40 శాతం వసూళ్లు వస్తేనే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుంది. ఇక ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, రవి దూబే లక్ష్మణుడిగా నటిస్తుండగా, యశ్ రావణాసురుడిగా కనిపించనున్నారు. యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ భారీ పాన్-ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. నవంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా ప్రీవ్యూలు ప్రదర్శించనుండగా, నవంబర్ 5న సినిమా థియేటర్లలో సందడి చేయనుంది. కేవలం థియేట్రికల్ కలెక్షన్లే కాకుండా శాటిలైట్, డిజిటల్ మరియు ఇతర హక్కుల ద్వారా కూడా భారీ రాబడి వస్తేనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సురక్షితంగా బయటపడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.



ఆ విషయంలో గర్వపడుతున్నా!

తన సినీ ప్రయాణంలో నటన మొదలుకొని భాష, సంభాషణలు పలికే విధానం, యాస.. ఇలా ఎన్నో విషయాల్లో విమర్శలను ఎదుర్కొన్నానని, అయితే వాటి కారణంగా తాను ఏనాడు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోలేదని రష్మిక మందన్న స్పష్టం చేసింది. విజయ్ దేవరకొండతో కలిసి ఇటీవల ‘కాఫీ విత్ కరణ్’ సీజన్ 9లో పాల్గొన్న ఆమె తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది.ముఖ్యంగా హిందీ మాట్లాడే విధానం, దక్షిణాదియాసపై వస్తున్న విమర్శలకు గట్టిగా సమాధానమిచ్చింది. ‘నేను దక్షిణాది అమ్మాయిని. నా మాటల్లో ప్రాంతీయ యాస కనిపించడం సహజం. దానిని తప్పుగా అర్థం చేసుకోవద్దు. నేను నటించే ప్రతి సినిమాకు డబ్బింగ్ ఆర్టిస్టులతో సంభాషణలు చెప్పించుకునే అవకాశం ఉంటుంది. కానీ నేనే డబ్బింగ్ చెప్పాలని చాలా మంది దర్శకులు కోరుతున్నారు. భిన్న భాషల్లో సొంత గొంతుతో డబ్బింగ్ చెప్పడం సవాలుతో కూడుకున్న పని. అన్ని భాషల్లో సొంతంగా డబ్బింగ్ చెప్పడం ఎంతో గర్వంగా భావిస్తున్నా’ అని రష్మిక మందన్న పేర్కొన్నది.



ప్రభాస్ పుట్టినరోజు స్పెషల్..

-‘కల్కి 2’ నుంచి అదిరిపోయే అప్‌డేట్, మళ్లీ భైరవగా డార్లింగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు అదిరిపోయే కానుక అందింది. దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ‘కల్కి 2898 ఏడీ’ చిత్రానికి కొనసాగింపుగా రూపొందనున్న ‘కల్కి 2’పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు ప్రారంభమవుతుందా? ప్రభాస్ మళ్లీ ఎప్పుడు సెట్స్‌లోకి అడుగుపెడతాడా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది.‘కల్కి 2’కు సంబంధించిన తాజా వీడియోలో ప్రభాస్‌ను మరోసారి భైరవ పాత్రలో చూపించే కొన్ని దృశ్యాలను చిత్రబృందం పంచుకుంది. దీంతో ఈ సినిమా గురించి ఎదురుచూస్తున్న అభిమానులకు కొత్త ఉత్సాహం వచ్చింది.మొదటి భాగంలో భైరవ పాత్రలో ప్రభాస్ చూపించిన విన్యాసాలు, తెరపై ఆయన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు రెండో భాగంలో ఆయన పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తి మరింత పెరిగింది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఈ వీడియో సినిమా నిర్మాణంపై అభిమానుల్లో చర్చకు దారితీసింది. అయితే ఈ వీడియోతోనే చిత్రీకరణ ప్రారంభ తేదీ ఖరారైనట్లు భావించకూడదు. షూటింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తొలి భాగంలో కనిపించిన అద్భుతమైన ప్రపంచాన్ని మరింత విస్తరించేలా రెండో భాగాన్ని రూపొందించనున్నారనే అంచనాలు ఉన్నాయి. ప్రభాస్‌తో పాటు సాయిపల్లవి, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ వంటి ప్రముఖ నటీనటులు ఈ ప్రాజెక్టుతో సంబంధం కలిగి ఉన్నారు. సంగీతాన్ని సంతోష్ నారాయణన్ అందిస్తున్నారు. ‘కల్కి 2898 ఏడీ’ తొలి భాగం విజయంతో రెండో భాగంపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కథలోని కీలక మలుపులు, ప్రధాన పాత్రల మధ్య సంబంధాలు, భవిష్యత్తు ప్రపంచం నేపథ్యంలో సాగే సంఘటనలు రెండో భాగంలో ఎలా ఉండబోతున్నాయనే విషయంపై అభిమానులు చర్చించుకుంటున్నారు.



వెంకటేష్ ‘ఆదర్శ కుటుంబం’ ఎఫెక్ట్..

విడుదల తేదీలు మార్చుకున్న చిన్న సినిమాలు!

టాలీవుడ్‌లో సినిమాల విడుదల తేదీల మార్పులు బాక్సాఫీస్ సమీకరణాలను ప్రభావితం చేస్తున్నాయి. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో తెరకెక్కుతున్న ‘ఆదర్శ కుటుంబం -- హౌస్ నెం. 47’ చిత్రం అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తొలుత అక్టోబర్ 2న విడుదల చేయాలని భావించిన చిత్ర బృందం, ఆ తర్వాత అక్టోబర్ 9కి వాయిదా వేసింది. తాజాగా మరోసారి తేదీని మార్చి అక్టోబర్ 30న విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ మార్పుతో అదే రోజున విడుదల కావాల్సిన కొన్ని చిన్న సినిమాలు తమ ప్రణాళికలను మార్చుకున్నాయి.వెంకటేష్ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రావాలని భావించిన ‘ఇట్లు అర్జున’, ‘సమ్మర్ హాలిడేస్’ చిత్ర బృందాలు వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఈ రెండు సినిమాలను నవంబర్ 6న విడుదల చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పెద్ద హీరో సినిమా విడుదలైనప్పుడు థియేటర్ల కేటాయింపు, ప్రారంభ వసూళ్ల విషయంలో చిన్న చిత్రాలకు పోటీ ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అందుకే ఒక వారం ఆలస్యంగా విడుదల చేస్తే థియేటర్లు అందుబాటులోకి రావడంతో పాటు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించేందుకు మెరుగైన అవకాశం లభిస్తుందని ఆయా చిత్రాల నిర్మాతలు భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు, అక్టోబర్ 30న విడుదల చేయాలని భావించిన ‘చంద్రయాన్’, ‘ఏమో ఏమో ఇది’ చిత్రాల విడుదల ప్రణాళికల్లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ రెండు సినిమాల కొత్త విడుదల తేదీలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. చిత్ర బృందాలు త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. టాలీవుడ్‌లో పెద్ద సినిమాల విడుదల తేదీలు ఖరారైనప్పుడు, అదే సమయంలో విడుదలకు సిద్ధమవుతున్న చిన్న చిత్రాల నిర్మాతలు తమ ప్రణాళికలను మరోసారి పరిశీలించడం సాధారణమే. థియేటర్ల సమస్య, ప్రేక్షకుల ఆదరణ, ప్రారంభ వసూళ్లు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని విడుదల తేదీలను మార్చుకుంటుంటారు. ప్రస్తుతం ‘ఆదర్శ కుటుంబం -- హౌస్ నెం. 47’ అక్టోబర్ 30న విడుదల కానుండటంతో ఆ తేదీ చుట్టూ బాక్సాఫీస్ పోటీపై ఆసక్తి నెలకొంది. ‘ఇట్లు అర్జున’, ‘సమ్మర్ హాలిడేస్’ నవంబర్ 6కి వెళ్లగా, ‘చంద్రయాన్’, ‘ఏమో ఏమో ఇది’ కొత్త తేదీల కోసం ఎదురుచూస్తున్నాయి. అయితే ఈ విడుదల తేదీలకు సంబంధించిన తుది వివరాలు ఆయా చిత్ర బృందాల అధికారిక ప్రకటనలతో స్పష్టమవుతాయి.



Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com